

మనం కర్నూలు

గురువారం | 4 | జనవరి | 2018 | పేజీలు : 16

విగత జీవులైన వలస జీవులు



- ఆస్పరి రైల్వే గేటు దగ్గర మినీ లారీ బోల్తా..
- క్షణాలలో గాలిలో కలిసిన 7గురి ప్రాణాలు
- 5 మందికి తీవ్రగాయాలు, ఆసుపత్రికి తరలింపు
- శోక సంద్రంలో కొత్తపేట గ్రామం
- ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి
- బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గుమ్మనూరు, టీడీపీ ఇంచార్జీ వీరభద్రగౌడ్



ఆలూరు/ఆస్పరి, జనవరి 03, మనంన్యూస్ః వారంతా కూలీలు.. రెక్కాడితే కాని డొక్కాడని బతుకు లు.. బతుకు తిప్పల కోసం సూదూర ప్రాంతాలకు వలస వెళ్లారు... సుగ్గిమొత్తం చూసుకుని అయిన వారి కోసం ఆతృతతో స్వగ్రామానికి బయలు దేరారు. మరి కాసేపు గడిస్తే.. ఇంట్లో బంధువులతో సంతోషంగా గడిపేవారు.. అయితే విధి వెంటాడింది... రోడ్డు ప్రమాదం రూపంలో వారిని మృత్యువ్యు కబలించింది. నల్గొండ నుండి కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవ్గరంలోని కొత్తపేట గ్రామానికి వెలుతున్న వలస కూలీల మినీ లారి టైరు పగిలిపోయింది. ఒక్కసారిగా పల్టీలు కొడుతూ రోడ్డుపై పడింది. అందులో ప్రయాణిస్తున్న 19 మంది వలస కూలీలలో నలుగురు అక్కడికక్కడే మతి చెందారు. మరో ముగ్గురుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయపడిన వారిని ఆదోని ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్సకు కర్నూలుక తరలిస్తుండగా మరో ఇద్దరు మార్గమద్యంలో మరణించారు. మరొకరు కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే...

ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాలో పత్తిచేనులో కూలీ పనిచేసుకంటూ పిల్లాపాపలతో సహా అందరూ మండలంలోని దేవరగట్టు ఉత్సవాలు ముగిసిన వెంటనే వలస వెళ్లారు. దాదాపు మూడు నెలలు అక్కడ పత్తిపొలాల్లో, వరి చేనుల్లో పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు.అక్కడ పనులు ముగియడంతో తిరిగి మూటముల్ల సర్దుకొని సంక్రాంతికి తమ సొంత గ్రామానికి బయలు దేరారు. వారు మూడు నెలలు అక్కడ పనిచేసిన కాలానికి అక్కడ వారు ఇచ్చిన డబ్బులే గాక వరిబియ్యం ఇతర సరుకులను పండుగ కు అన్ని కుటుంబాల వారు దాదాపు 30 ప్యాకెట్ల వరకు బియ్యాన్ని అదే మినిలారీలో వేసుకొని తిరుగు ప్రయాణం మొదలు పెట్టారు. తమ గ్రామానికి 35 కిలోమీటరల దూరం అంటే ఒక గంట ప్రయాణం చేస్తే వారి ఊరికి చేరుకునే లోపు ఒక్కసారిగా ఘోర రోడ్డు ప్రమాదంలో జరిగింది. కొత్తపేటకు చెందిన వ్యక్తులు 7గురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో మిగతా 2లో...

సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందిస్తాం

- మద్దికేర మండలంలో డిప్యూటీ సీఎం పర్యటన
- సీసీ రోడ్లకు శంకుస్థాపన
- జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్న కేఈ

కర్నూలు, జనవరి 03, మనంన్యూస్ ః ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందిస్తామని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి అన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా.. బుధవారం ఆయన మద్దికేర మండలంలోని బసినేపల్లె, పెరవలి, బురుజుల గ్రామాల్లో పర్యటించారు. సీసీ రోడ్లను ప్రారంభించారు.

అలాగే పెరవలిలో దేవర ఉత్సవాల్లో పాల్గొన్నారు. ముఖ్యంగా బసినేపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రధానంగా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్దులకు, వితంతువులకు రూ.200 నుంచి వెయ్యి, వికలాంగులకు రూ.500 నుంచి



సమావేశంలో మాట్లాడుతున్న కేఈ కృష్ణమూర్తి

రూ.1,500లకు పింఛన్ పెంచడం జరిగిందన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ఇళ్లను మంజూరు చేశామన్నారు. రైతులకు, పొదుపు మహిళలకు రుణాలు మాఫీ చేశామన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాల్లో మిగతా 2లో...

నత్తనడకన అండర్ బ్రిడ్జి పనులు

సెంటర్‌స్ప్రెడ్‌లో..

ప్రజల వద్దకే పాలన

విగత జీవులైన వలస జీవులు





మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొత్తపేటకు చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మరణించిన కుటుంబాలకు రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఆలూరు ఎంఎల్‌ఏ గుమ్మనూరు జయరాం అన్నారు. గాయపడ్డ వారికి రూ. 5లక్షలు అందించాలని , ప్రమాదానికి కారణమైన సంఘటనలను పర్యవేక్షించి బాధితులను ఆదుకోవాలన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

వరిబియ్యం ప్యాకెట్లు మీదపడి ఊపిరి ఆడక కొందరు మరణించగా మరికొందరు టిప్పర్ నుండి ఎగిరి రోడ్డుపై పడడంతో తీవ్ర గాయాలతో మతి చెందారు. ప్రమాదంలో అక్కడికక్కడే నరసమ్మ, గోవిందమ్మ, శేకమ్మ, హనుమంతమ్మలు మరణించగా ఆస్పరి పోలీసులు మిగిలిని వారిని ఆదోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స నందించి మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో నారాయణ, ఈరమ్మలు మరణించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగమ్మ అనే మహిళ మతి చెందింది. అయితే ఇంకా ఇద్దరు అనగా నారాయణ భార్య, కూతురు స్రవంతి(10) కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నట్లు సమాచారం. సంగటనా స్థలానికి ఆలూరు ఎంఎల్‌ఏ గుమ్మనూరు జయరాం, ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడు చేరుకొని ప్రమాద కారణాలను తెలుసుకొని భాదిత కుటుంబాలను పరామర్శించారు. భాదితులను ప్రభుత్వం ఆదుకుంటుందని వారు తెలిపారు. ఎంఎల్‌ఏ గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మతులకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని గాయపడ్డ వారికి 5లక్షల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే సాయంత్ర ం జిల్లా ఎస్పీ గోపినాథ్‌జెట్టి యాదవ్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను స్థానిక సి.ఐ, ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు. 7 మంది మర ణించడంతో కొత్తపేట గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.



ఉపాధి లేకనే వలసలు...ః వలసలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అమలు చేస్తున్న మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో అనుకునంత ఫలితాలు ఇవ్వటం లేదు. ఏడాదికి ఉపాధి కూలీలకు వేతనాలు రాకపోటం... కుటుంబ పోషణ భారం కావటంతో కడుపు నింపుకునేందుకు సూదూర ప్రాంతాలకు వలసలు వేళ్లి నానా ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది పనుల చేసుకుని గ్రామాలకు చేరుకుంటే.. మరికొంతమంది అక్కడే తనువు చాలించిన ఘటనలు అనేకం వెలుగుచూస్తున్నాయి. గ్రామాలలో ఉపాధి చూపించాల్సిన అధికారులు కూడా రాజకీయ జోక్యంతో పూర్తి స్థాయిలలో గ్రామాలలోఉపాధి పనులను చూపించటం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో బతుకు దెరువు కొసం వలసలు నిత్యకృత్యమై బతుకులు తేల్లారుతున్నాయి.

బాధితులను ఆదుకుంటాంః టిడిపి ఇంచార్జీ వీరభద్రగౌడ్

ఆస్పరి రైల్వే గేట్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మతి చెందిన బాధిత కుటుంబాలను తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుంటుందని టిడిపి ఇంచార్జీ వీరభద్రగౌడ్ అన్నారు. ఆదోని ప్రభుత్వ అసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను, మతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మతి చెందిన వారు , గాయపడిన వారు చంద్రన్న భీమా పథకంలో ఉన్నట్లు అయితే వారందరికి ప్రభుత్వం రూ. 3 లక్షల నుంచి 5 లక్షలదాకా ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. బాధితులు ఆధైర్య పడవద్దని గాయపడ్డ వారిని ఆరోగ్యశ్రీ పథకం కింద మెరుగైన చికిత్స అందించేందుకు కషి చేస్తామన్నారు.

సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)



రైతులకు రుణ పత్రాలు అందజేస్తున్న కేఈ

తాగునీరు, సాగునీరు అందించడంతో పాటు రోడ్లు, సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి కూడా పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇంకా ఎంతో చేయాల్సి ఉందని, ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ప్రతిపక్షాలు కూడా సలహాలు, సూచనలు ఇస్తే.. స్వీకరించి పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అలా కాకుండా ఊరికే విమర్శంచడం తగదన్నారు. అనంతరం అర్హులకు కొత్తగా మంజూరైన రేషన్, పింఛన్ కార్డులను లబ్దిదారులకు అందజేశారు. అలాగే రుణమాఫి కింద రూ.50వేల ప్రకారం రైతులకు రుణ పత్రాలు, వ్యవసాయ పరికరాలు డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందించారు. అనంతరం పెరవలిలో జరుగుతున్న ఊరి దేవరలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అందరూ బాగుండాలని కోరారు. కార్యక్రమంలో పత్తికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ శ్యాం బాబు, మద్దికేర, పత్తికొండ ఎంపీపీలు పద్మావతి, రాజేశ్వరి, జడ్పీటీ సీలు పురుషోత్తం చౌదరి, సుకన్య, టీడీపీ మండల కన్వీనర్ ధనుంజయ, సాంబశివారెడ్డి, నాగయ్య గౌడ్, దాదావలి తదితరులు పాల్గొన్నారు.

డి.బెళగల్‌లో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్

- **ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహకారంతో ఏర్పాటు**
- **స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని టోర్నమెంట్ నిర్వహణ**

కోసిగి, జనవరి 03 (మనం న్యూస్) : కోసిగి మండల పరిధిలోని డి.బెళగల్ గ్రామంలో యువజన దినోత్సవాన్ని పురష్క రించుకొని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సహకారంతో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వహకులు రామయ్య, నాగరాజు, బసవరాజు, భీమ, ఉసేని తెలిపారు. బుధవారం నిర్వహకులు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో యువతకు ఆదర్శ ప్రియుడైన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గ్రామంలో మొట్టమొదటి సారి జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తు న్నామని చెప్పారు.ఆ పోటీ లను ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వహ కులు వెల్లడించారు. ఆ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ జట్ల పేర్లను ఈనెల 9వ తేదీ లోపు నమోదు చేసు కోవాలని కోరారు. టోర్న మెంట్ ప్రవేశ రుసుము రూ.500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా రూ. 15,016 , రెండవ బహు మతిగా రూ. 10,016, మూడవ బహుమతిగా రూ.5,016, నాల్గవ బహుమతిగా 2,016 అందజేస్తామని వారు తెలుయజేశారు. పోటీలు జరిగే సమయంలో అంపైర్ల నిర్ణయమే తుది నిర్ణయ మని, పోటీలున్న ప్పుడు సమయానికి హాజరు కాకపోతే మ్యాచ్ క్రాస్ చేయబడుతుందన్నారు. పూర్తి సమాచారం కొరకు 8374664307, 9652358240, 9848116097, 8186971494 ఫోన్ నంబర్లను సంప్రదించాలని నిర్వహకులు కోరారు.

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

కోడుమూర్, జనవరి 01, మనం న్యూస్ ః ప్రజలవద్దకుపాలనఅన్న రీతిలో ప్రజల అవసరాలను తీరుచుట కొరకు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న5వ విడత జన్మభూమి ప్రతి డిపార్టుమేంట్ నుండి అధికారులు హాజరుయ్యరు ప్రజలు కన్న అధికారులు ఎక్కువ మంది పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో6రేషన్ కార్డులు, గర్భిని స్రీలకు శ్రీమంతము చేసి వారికి గాజులు, 1జాకెట్టు పంపినీ చేసారు. మరుగుదొడ్ల యెక్క ప్రాముఖ్యతను గురించి మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాష వివరించగా గ్రామాన్ని అభివృధి పథములో నడిపించుటను గురించి మండల అభివృధి అధికారి వివిధ ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫించన్ల కొరకు2అప్లికేషన్లు రేషన్లల కొరకు20గృహనిర్మనము కోరకు52అర్జిలు వచ్చాయి.ఈ కార్యక్రమం లో తహసిల్దారు గారు రామకృష్ణ నోడర్ అధికారి బాస్కర్ రెడ్డి,జీ్వాఉమమహేశ్వరమ్మ మండల అభివృధి అధికారి, ఆదెయ్య,రెవిన్యూఇన్స్పెక్టర్ మధుమతి,ఏవో అక్బర్ బాష విఆర్వోలు వెంకటరాముడు,నారాయణ,పరమేష్,చంద్రశేఖరరావు,మీసేవ నిర్వాహకులు శివరాముడు, గ్రామసేవకులు పాల్గోన్నారు.



బడుగుల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం

కొత్తళం, జనవరి3 (మనం న్యూస్): బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్యేయమని టిడిపి జిల్లా కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కాత్రికి, లింగాలదిన్నె, బాపురం గ్రామాలలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ లోటు బడ్జెట్‌లోను ప్రజా సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం కోసమే చంద్రబాబునాయుడు జన్మభూమిని చేపట్టారన్నారు. టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి సహకారంతో గ్రామాలలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించడంతో పాటు అన్ని కాలనీలలోను సిమెంటురోడ్లు, డ్రైనేజిలను నిర్మిస్తున్నామన్నారు. చంద్రన్న బీమా రైతుల రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఇప్పటి వరకు దాదాపు రూ.60 కోట్లకు పైగా అభివృద్ధి పనులను చేపట్టామని మరో వంద కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపామన్నారు. కొత్తళం మండలానికి ప్రభుత్వం కొత్తగా 857 రేషన్‌కార్డులు మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. ప్రజలు సైతం అభివృద్ధి చేసేవారికే పట్టం కట్టాలన్నారు. అనంతరం లబ్దిదారులకు రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉలిగయ్య, ఉరుకుంద ఈరన్న మాజి ట్రస్టుబోర్డు చైర్మెన్ చెన్నబసప్ప, మండల నోడల్ అధికారి సత్యనారాయణ చౌదరి, ఎంపిడివో బంగారమ్మ, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఈవోఆర్డి సూర్యనారాయణ, ఎస్సై సుబ్రమణ్యంరెడ్డి, ఏవో నరసింహులు, మండల ఇంజనీర్లు మద్దిలేటి. కేశవరెడ్డి, సోమన్న, రంగస్వామి, ఆయా గ్రామాల సర్పంచ్ లు చంద్ర, విశాలాక్షి, అంపమ్మ,ఎంపిటిసిలు మారెన్న, ఇందిరమ్మ, బాబు, ఆయా శాఖల అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి



రేషన్‌కార్డులను పంపిణీ చేస్తున్న శ్రీనివాసరెడ్డి

జన్మభూమిని సద్వినియోగం చేసుకోండి





● తహశీల్దారు లక్ష్మీదేవి

ఆళ్లగడ్డ, జనవరి 03, మనం న్యూస్ : ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన 5 వ విడుత జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డ తహశీల్దారు లక్ష్మిదేవి పేర్కొన్నారు. బుధవారం నాడు నల్లగట్ల, గూబగుండం గ్రామాల్లో ఆయా సర్పంచుల అధికారుల మధ్య జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా తహశీల్దారు లక్ష్మిదేవి మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం ప్రతి పేదవాడికి పింఛన్‌లు, రేషన్ కార్డులు, గృహాలు, మంజూరు అయినేటివి మరలా దరఖాస్తు చేసుకోవడానికి ఈ జన్మభూమి , మాఊరు కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుందన్నారు. అంతకు ముందు ఎంపీపీ బండి చంద్రుడు అధ్యక్షతన కార్యక్రమం ముఖ్యమంత్రి పంపినటువంటి జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. బండి చంద్రుడు మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ప్రతిఫలాలు అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కేవలం జన్మభూమి కార్యక్రమమే కాకుండా ఇతర సమయాలలో కూడా ప్రభుత్వ ప్రతిఫలాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో చిన్నరాముడు మాట్లాడుతూ జన్మభూమిలో, మాఊరు కార్యక్రమంలో పింఛన్ లు, రేషన్ కార్డులు, గృహాలకే కాకుండా ముఖ్యంగా మరుగుదొడ్లను ప్రతి ఒక్కరు నిర్మించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటరమణ వర్మ, నల్లగట్ల సర్పంచు శ్రీరాములు, గూబగుండం సర్పంచు పాములేటి,వీఆర్వోలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కస్తూరిబా స్కూల్ ను తనిఖీ చేసిన పంబా భాస్కర్

దొర్నిపాడు, జనవరి 03, మనం న్యూస్ : మండలంలోని దొర్నిపాడు సమీపంలోని కస్తూరిబా పాఠశాలను ఎస్సీ, ఎస్టీ కమిటీ మానటరింగ్ కమిటీ సభ్యుడు పంబా భాస్కర్ బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన విద్యార్థినిలతో మాట్లాడుతూ ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి విద్యార్థినిల కోసం విద్యా వ్యాప్తి కోసం ఖర్చు చేస్తుంది కనుక ప్రతి ఒక్క విద్యార్థిని కష్ట పడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చదువులపైనే తమ దృష్టి సారించాలని ఎంతో మంది సాంఘిక సంక్షేమ హాస్టల్ లో చదివిన వారు ఉన్నత పదవులలో ఉన్నారని, అలాంటిది మీరు కూడా కష్ట పడి చదివి ఉన్నత పదవులలో ఉండేవిధంగా అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థినిలను కోరారు. ఈసందర్భంగా కస్తూరిబా స్కూల్ సమస్యల మయంలో ఉందని ముఖ్యంగా ప్రహరి గోడ లేక పోవడంతో వారికి రక్షణ లేకుండా ఉందని రాత్రి వేళల్లో కూడా అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనుక వెంటనే ఈ సమస్యలను కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాని ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. పంబా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థినిలకు పౌష్టికాహారం అందించాలని తమ పిల్లల మాదిరే వీరిని చూసుకోవాల్సిందిగా హాస్టల్ సిబ్బందిని ఆయన కోరారు. ఇక్కడ ఉన్న సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు,సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థునిలతో మాట్లాడుతున్న ఎస్సీ ఎస్టీ మానటరింగ్ కమిటీ సభ్యుడు పంబా భాస్కర్

వైద్యశిబిరానికి విశేష స్పందన



తుగ్గలి, జనవరి3 (మనం న్యూస్): మండలంలోని మార్లెళ్ల, ముక్కెళ్ల గ్రామాలలో బుధవారము నిర్వహించిన 5వవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో చేపట్టిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఇందులో పలువురికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందుల ను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో తుగ్గలి, పగిడిరాయి వైద్యాధికారులు రాజేశ్వరి, ప్రియాంక, సిహెచ్ఓ ఉస్మాన్‌బాషా, సూపర్‌వైజర్స్ మోహన్, వరలక్ష్మి, ఏఎన్ఎం వన్నూర్ బాషా, శకుంతల, రేఖా, ఆరోగ్యమిత్ర కాశీం మరియు వెర్య ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 12 నుండి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు శెలవు



దొర్నిపాడు, జనవరి 03, మనం న్యూస్ : మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఈ నెల 12 వ తేది నుండి ప్రభుత్వం శెలవులు ప్రకటించినట్లు మండల విద్యాధికారి మోహన్ రెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి 11 నుండి సంక్రాంతి శెలవులు ప్రకటించేదని, జన్మభూమి కార్యక్రమాలు ఉండడం వల్ల జనవరి 12 నుండి 22 వ తేది వరకు శెలవులు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ అధికారప్రజల వద్ద కు వెళ్లి స్థానికంగా వారిని సమస్యలను తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కరించే విధంగా జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి శెలవులలో స్వల్ప మార్పులు చేసి 11 వ తేది కి బదులుగా 12 వ తేది నుండి 22 వ తేదిన సోమవారం పాఠశాలలను పునః ప్రారంభించేట్లు ఏర్పాట్లు చేసినట్ల ఆయన తెలిపారు. కనుక ఈ విషయాన్ని మండల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వర్తిస్తాయన్నారు.

అన్నదానానికి రూ.10వేలు విరాళం



కొత్తళం, జనవరి3 (మనన్యూస్): ప్రసిద్ద పుణ్య క్షేత్రమైన ఉరుకుంద గ్రామంలో వెలసిన ఈరణ్ణ (నరసింహ)స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్య అన్నదాన పథకానికి భక్తుడు విరాళం ఇచ్చాడు. బుధవారం బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్‌కు చెందిన నాగేంద్ర అనే భక్తుడు తన వంతుగా రూ.10వేలను విరాళంగా ఆలయ జూనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్‌కు అందజేశారు. భక్తునికి ఆలయ అధికారులు స్వామి ప్రసాదాన్ని అందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు విరివిగా విరాళాలు ఇవ్వాలని అధికారులు కోరారు.

రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోండి



తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసతున్న ప్రజలు

కొత్తళం, జనవరి3 (మనం న్యూస్): మండల కేంద్రమైన కొత్తళం లోని 3వ రేషన్ షాపు డీలర్‌పై రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు మండల తహశీల్దార్ శ్రీనివాసరావుకు ఫిర్యా దు చేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ నిత్యవసర వస్తువులను సక్రమంగా పంపిణి చేయడం లేదని అందే కాక బియ్యం తూకాలలో పలు అవకతవకలకు అక్రమాలకు పాల్పడుతు న్నాడని ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతూ సదరు డీలర్‌పై విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. డీలర్లు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు.

తుంగభద్ర నదిపై రిజర్వాయర్‌ను నిర్మించాలని వినతి



కొత్తళం, జనవరి3 (మనం న్యూస్): మండల పరిధిలోని మేళిగ నూరు వద్ద తుంగభద్ర నదిపై రిజర్వాయర్‌ను నిర్మించి రైతులను ఆదుకోవాలని సిపిఎం డివిజన్ నాయకుడు మల్లయ్య, మండల కార్యదర్శి లింగన్నలు కోరారు. బుధవారం ఈ మేరకు వినతిపత్రాన్ని మండల నోడల్ అధికారి సత్యనారాయణ చౌదరి, టిడిపి జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డికు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కొత్తళం మండలంలోనే తుంగభద్ర నది ప్రవహిస్తున్నా ఈ ప్రాంత ప్రజలు తాగునీరు. సాగునీరు సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. 20 టిఎంసీల సామర్థ్యంతో నదిపై రిజర్వాయర్‌ను నిర్మిస్తే వందలాది ఎకారలకు సాగునీరు అందడంతో పాటు ఆయా గ్రామాలలో తాగునీటి సమస్య తీరుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి రిజర్వాయర్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

జన్మభూమి కార్యక్రమంతో సమస్యలు పరిష్కారం



తుగ్గలి, జనవరి3 (మనం న్యూస్): గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న మౌళిక సమస్యలతో పాటు ప్రజాసమస్యలను పరిస్కరించడమే జన్మభూమి మాఊరు లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యులు వరలక్ష్మి, నోడల్ అధికారి చెన్నయ్య అన్నారు. బుధవారము మండల పరిధిలోని మార్లెళ్ల, ముక్కెళ్ల గ్రామాలలో ఆ గ్రామాల సర్పంచులు వెంకటేష్, జయరంగయ్య అధ్యక్ష్యతన 5వవిడత జన్మభూమి మాఊరు కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభు త్వ పథకాలను క్షేత్రస్దాయిలో ప్రజలకు అందించడంతో పాటు అవి అర్హులైన వారికి అందేవిధంగా చర్యలు తీసుకోవడంలో అధికారులు చిత్తశుద్దితో కృషి చేయాలన్నారు. అనంతరం కొత్త రేషన్ కార్డులను లబ్దిదారులకు అందజేసారు. ఈకార్యక్రమంలో యంఇఓ రామా వెంకటేశ్వర్లు, డిప్యూటి తహశిల్దార్ వెంకటలక్ష్మితో పాటు పలుశాఖల అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు ఎంపిటిసీ వెంకటరాముడు పాల్గోన్నారు.

నేడు సిపిఐ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రాక

- **ఎరుపెక్కిన ఆస్పరి**



ఆస్పరి,జనవరి03, మనం న్యూస్: నేడు జరిగే తాలుకా మహసభలు ఆస్పరి ప్రధాన వీదులు అన్ని ఎరుపు జెండాలతో ఎరుపు మయ్యంగా మారాయి, 10 వ మహసభలకు రాష్ట ప్రధాన కార్యదర్శి రామకృష్ణ , రాష్ట్ర రైతు సంఘం నాయకులు రామచంద్రయ్య ముఖ్య అతిధులుగా హజరు కానున్నారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజక వర్గంలో ని సమస్యలపై మాట్లాడుతారు అని నాయకులు తెలిపారు. జిల్లా మహసభలకు సిపిఐ జెండాలతో ప్రధాన వీదులన్ని ఎరుపుమయంగా మారాయి.

జొహరాపురం వెళ్ళే బ్రిడ్జిని నిర్మించాలి

- **4,5 వార్డు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు టి. మల్లి**

కర్నూలు, జనవరి03, మనం న్యూస్: జిల్లాలోని జెమ్మిచెట్టు దగ్గర నుండి జొహపురానికి వెళ్ళు బ్రిడ్జి 2009 వర్షాల కారణంగా బ్రిడ్జి ఇరువైపుల వున్న ప్రహారి గోడ పూర్తిగా విరిగిపోయిందని 4,5 వార్డు అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మల్లి బుధువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ బ్రిడ్జి వెంబడి ప్రతి రోజు ఎంతో మంది విద్యార్ధులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, మహిళలు రాకపోకలు జరుగుచున్నవి, వీదిలైట్లు కూడా సరిగ్గా లెని కారణంగా ప్రజలు భయబ్రాంతులకు గురి అవుతున్నారు. విటిపై అధి కారులకు ఎన్ని సార్లు స్పందించిన పట్టించుకొవడం లేదన్నారు. పక్కనే దేవాలయం ఉండంతో అనేక మంది భక్తులు వస్తువుంటారు, పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్ వుండటం వల్ల భుక్తులు దుర్వాసనను భరించ లేక పోతున్నారు అన్నారు, బుధువారం 4,5 వార్డు అభివృద్ది కమిటీ ప్రజలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

పొంచి వున్న ప్రమాదం

- **ప్రమాదకరంగా మారిన కొండ గ్రీల్**



ప్యాపిలి,జనవరి 03, మనం న్యూస్: ప్యాపిలి మండలం పొదోడ్డి గ్రామంలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కొండబాగాన్ని త్రవ్వారు, తవ్వీన భాగానికి ఆడావిడిగా గ్రీల్ ఎర్పాటు చెయడంతో కొండ ప్రాంతంలో నివసిస్తున్న పిల్లలు, వృద్దులు ప్రమాదన భారినపడి గాయాలపాలు అవుతున్నారు. ఈ విషయంపై గ్రామస్తులు పలుమార్లు హైవే 44 అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందిచిన దాలాలు లేవు, జిల్లా అధికారులు స్పందించి కొండ సమీపంలో చుట్టు ప్రహరి గొడ నిర్మించి గ్రామస్తులు ప్రమాదాలకు గురికాకుండా చూడాలని గ్రామస్తులు కొరుతున్నారు.

ఘనంగా సావిత్రి బాయి, పూలే జయంతి



పూలమాల వేస్తున్న స్వఛ్చంద సేవా నిర్వహకులు, వివిద సంఘాల నాయకులు

పాములపాడు, జనవరి 03, మనం న్యూస్: మండల కేంద్రమైన పాములపాడులోని సాక్షరా భారత్ ఎఈసి కేంద్రంలో ప్రజా సంఘాలు, స్వఛ్చంద సంస్దల అధ్వర్యంలో ఘనంగా సామాజికి విప్లవ కారిని మన దేశపు తోలి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతిని బుదువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిద ప్రజా సంఘాల నాయకులు, స్వఛ్చంద సేవా సంస్ధల నిర్వహకులు మాట్లాడుతూ మహరాష్ట్రలోని సితరా జిల్లా, ఖండాల తాలుక, నయగావ్ గ్రామంలో 1831 జనవరి 03న రైతు కుటుంబంలో జన్మించిందన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యం కొనసాగుతున్న ఆకాలంలో ఆమే సంఘ సంస్కరణలకు బాటలు వేసింది. తన లాగా మహిళందరు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెంది చైతన్యం అవుతుందని భావించి 1848 మే 12న బహుజనుల కొసం పూణే లోని బుధవార్ పేటలో మొదటి పాఠశాలను ప్రారంభించింది. మంచి నీటి బావిని త్వవించి నీటి సదుపాయం కల్పించింది. సమాజ సేవా ద్వారా సామాజికి విప్లవ కారిణిగా చరిత్రలో చిరస్మరణియులుగా సావిత్రి బాయి పూలే నిలిచిపోయారు. మన మందరం అమె అడుగు జాడలో నడిచి మన సమాజంలో వున్న ముడనమ్మకాలను పారదొలి మత సామరస్యనికి జాతీయ సమైక్యతకు ప్రపంచ శాంతిని కాపాడాలని యువతి, యువకులకు స్వఛ్చంద సంస్థ నిర్వాకులు ప్రజా సంఘ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి, నాయిబ్రాహ్మణ, రజక, మాలమహనాడు, వడ్డెర, యాదవ సంఘం నాయకులు సోములు, వెంటేశ్వర్లు, రాయపాటి, మురళీ మోహన్, కర్ణకార్, రామసుబ్బయ్య, బలిజ, మైనార్టీ సంఘ నాయకులు శివన్న, సయ్యధ్ అలీ, స్వఛ్చంద సేవా భారతి అధ్యక్షులు షర్పద్ధిన్ అలీ తదితరులు పాల్గొన్నారు.

కౌతాళంలో సావిత్రిబాయి పూలే జయంతి

కౌతాళం, జనవరి3 (మనం న్యూస్): భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, విద్యావేత్త సావిత్రబాయి పూలే 187వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కౌతాళంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం జగదీశ్వరయ్య మాట్లాడుతూ స్త్రీల అభివృద్ధి కోసం , విద్యాభివృద్ధి కోసం సావిత్రిబాయి చేసిన సేవలను కొనియాడారు. మహిళలకు ఆదర్శమూర్తి అని ఆమె చూపిన బాటలో పయనించి ఆమె ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అద్యక్షుడు అబ్దుల్ సలీం, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

కర్నూలులో ఘనంగా సావిత్రి బాయి పూలే 187వ జయంతి

- **బిసి సంక్షేమ సంఘం ఆధ్యక్షులు కృష్ణయ్య**



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాద్యాయులు

కర్నూలు స్థానిక బిసి క్యాంప్ కాలేజి హస్టల్‌లో ఘనంగా సామాజికి విప్లవ కారిని మన దేశపు తోలి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతిని బుదువారం ఘనంగా బిసి సంక్షేమ సంఘం ఆధ్యక్షులు కృష్ణయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహరాష్ట్రలోని సితరా జిల్లా, ఖండాల తాలుక, నయగావ్ గ్రామం లో 1831 జనవరి 03న రైతు కుటుంబంలో జన్మించిందన్నారు. బ్రాహ్మణ ఆధిపత్యం కొనసాగుతున్న ఆకాలంలో ఆమే సంఘ సంస్కరణలకు బాటలు వేసింది. తన లాగా మహిళందరు చదువుకుంటే సమాజం అభివృద్ధి చెంది చైతన్యం అవుతుందని భావించి 1848 మే 12న బహుజనుల కొసం పూణే లోని బుధవార్‌పేటలో మొదటి పాఠశాలను ప్రారంభించింది. మంచి నీటి బావిని త్వవించి నీటి సదుపాయం కల్పించింది. సమాజ సేవా ద్వారా సామాజికి విప్లవ కారిణిగా చరిత్రలో చిరస్మరణియులుగా సావిత్రి బాయి పూలే నిలిచిపోయారు. మన మందరం అమె అడుగు జాడలో నడిచి మన సమాజంలో వున్న ముడనమ్మకాలను పారదొలి మత సామరస్యనికి జాతీయ సమైక్యతకు ప్రపంచ శాంతిని కాపాడాలని యువతి, యువకులకు ఆయన తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

: మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి

కర్నూలు ప్రతినిధి,నవంబర్ 03, మనం న్యూస్: రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి , పాణ్యం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఏరాసు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం కల్లూరులోని విఠల్‌నగర్‌లో 26వ వార్డులో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 24 గంటలు కష్ట పడుతున్నారని తెలిపారు. అందుకే అన్ని వర్గాల ప్రజలకు పథకాలను ప్రవేశపెట్టారన్నారు. విద్య, వైద్య రంగాలకు తెలుగుదేశం ప్రభుత్వ హాయంలోనే పెద్ద పీఠ వేయటం జరిగిందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షీప్‌లు, ఫీజు రియంబర్స్ మెంట్ అందిస్తోందన్నారు. ఎన్‌టిఆర్ వైద్యం సేవల పేరుతో ప్రతిపేదవాడికి ఉన్నత , కార్పోరేట్



వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఫించన్లు, రేషన్‌కార్డులు, సిసి రోడ్డులు, మురికి కాలువలు, పారిశుద్యం పనులను చేస్తు, కర్నూలు నగరాన్ని అందంగా తీర్చిదిద్దాటం జరుగుతుందన్నారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటిగా మార్చటం ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు.

జన్మభూమిలో ఐసిడిఎస్ పాత్ర బేష్:

బాలింతులు, గర్భవతులు, చిన్నారుల ఆలన పాలనపై ఐసిడిఎస్ అంగన్‌వాడీ కార్యకర్తలు, వారి పిల్లలు ఇచ్చిన ప్రదర్శనలను అభినందనీయం.



గర్భవతులకు సీమాంతాలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి

గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు మధ్యాహ్నాం అందించే పోషక ఆహారాన్ని ప్రదర్శనకు వుంచారు. ఐసిడిఎస్ నుంచి ప్రజలకు అందించే సేవాలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం స్థానిక నాయకులు గడ్డం రామకృష్ణ, వెంకటస్వామి, సూపర్‌వైజర్ విజయకూమారి, అంగన్‌వాడీ వర్కర్‌లు కె. మంజూల, శ్రీదేవి తదితరులు పాల్గోన్నారు.

మహిళల్లో చైతన్యంకొసం పోరాడిన సావిత్రి బాయి సేవలు మరువ రాదు

నందికొట్కూరు. జనవరి 03 మనంన్యూస్: బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనలో అణగారిన కూలాల ల్లో చైతన్యంకొసం పోరాడిన సావిత్రి బాయిపూలే సేవలు మరవరాదని సిపిఐ నాయకులు తెలిపారు. స్థానిక సిపిఐ కార్యలయంలో సావిత్రి బాయి పూలే 187వ జయంతి ఘనంగా నిర్వహించారు నిరక్షరాసులను చదువుచెప్పడానికి ముందుకువచ్చిన ఎకైక మహిళన్నారు. అంటరానితనం కువ్యతిరేకంగ ఆపోరాడిందన్నారు.సావిత్రి బాయి పూలే జయంతిని ఉపాద్యాయదినోత్సవంగా జరుపుకొవలెనని ఆయన కొరారు. ఈకార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు,వడ్డెనవీన్ ఎపి మహిళ సమాఖ్య నాయకులు దానమ్మ,మున్నీ మునెమ్మ, అదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి ఆశయ సాధనకు కృషి చెయ్యాలి

- ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహణ
- పూలే చిత్ర పటానికి నివాళ్ళు అర్పించిన వైనం





కోసిగి, జనవరి 03 (మనం న్యూస్) : మహనీయు రాలయిన సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారి. బుధవారం కోసిగి మండల పరిధిలోని పల్లెపాడు, కందుకూరు ఉన్నత పాఠశాలల్లో, మోడల్ స్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. కార్యక్రమంలో భాగంగా పల్లిపాడు ఉన్నత పాఠశాలలో సీనియర్ ఉపాద్యాయులు సుధాకర్ బాబు గారి అధ్యక్షత న, కందుకూరులో హెచ్ఎం యుగంధర్ అధ్యక్షతన, మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ అధ్యక్షతన జయంతి వేడుకలు నిర్వహించారు. ముందు గా సావిత్రి బాయి పూలే గారి చిత్రపటానికి వక్తలు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీమతి. వి.శోభరాణి, ప్రిన్సిపాల్ తిప్పయ్య, హెచ్ఎం యుగంధర్ లు మాట్లాడారు.

సమాజంలోని ఉపాద్యాయులు, విద్యావంతులు మహనీయురాలు అయిన సావిత్రి బాయి ఆశయ సాధనకు కృష చేయా లని పిలుపునిచ్చారు. తదనంతరం సీనియర్ ఉపాద్యాయులు శిరోమణి మాట్లాడుతూ ప్రతి బాలిక చదువుకున్నప్పుడేసావిత్రి బాయికి నిజమైన నివాళి ఇచ్చిన వారవు తారని పేర్కొన్నారు. కార్య క్రమం లో సర్పంచ్ చంద్ర, ఆయా పాఠశాలల ఉపాద్యాయులు యశోద, భాస్కర్, వీరేష్, శేఖర్, పావని, లావణ్య, హసీన, మల్లయ్య, సుధాకర్, మల్లేశ్వరి, వెంకటేశ్వర్లు, రాజేష్, బసప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే టిడిపి ధ్యేయం



దేవనకొండ జనవరి 03 మనం న్యూస్: రాష్ట్రంలోని పేదల అభివృద్ధే ద్యేయంగా టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుడిసె క్రిష్ణమ్మ అన్నారు.బుదవారం మండల కేంధ్రమైన దేవనకొండ నందు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంతోషమే తాము భావించి ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా పేద ప్రజల కొరకు సంక్రాంతి కానుకలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అంతే కాక రాష్ట్రంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులను చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నాడని అందులో బాగంగానే ఇప్పటికే గత జరిగిన నంద్యాల కర్నూలు ఎమ్మెల్సీ స్థానాలను టిడిపి ఘనంగా కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు జగన్ బూటకపు మాటలను నమ్మటం లేదన్నారు. ప్రజా సమకల్ప యాత్ర పేరుతో జగన్ కేసుల నుండి తప్పించుకోవాలని చుస్తున్నారన్నారు. కాని చంద్రబాబు నాయుడు మాత్రం రాత్రి పగలు తేడా లేకుండా రాష్ట్ర అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మిదేవి ఆకుల వీరేష్ రామారావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయాలను ఏర్పాటు చేయండి

- కేంద్రమంత్రికి ఎంపి బుట్టా రేణుకా వినతి

కర్నూలు ప్రతినిధి, జనవరి03 మనం న్యూస్: రాష్ట్ర విభజన తరువాత, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తమ యొక్క ప్రోవిడెంట్ ఫండ్ కు సంబంధించిన వ్యవహారాల గురించి ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎంపి బుట్టారేణుక కేంద్ర ఆర్థిక సహాయ మంత్రివర్యులు సంతోష్ కుమార్ గంగోవర్ వివరించారు. ఈసందర్భంా అమె మాట్లాడుతూ కర్నూలు జిల్లా నందు సుమారు 1,10,000 కు మించి ఖాతాదారులు , సుమారు 60,000 కు మించి పదవి విరమణ పొందిన ఖాతాదారులు ఉన్నారు. వీరందరూ తమ సమస్యలు తీర్చుకొనుటకు సుమారు 200 నుండి 300-350 కిలోమీటర్స్ ప్రయాణించ వలసి వస్తుంది. కేంద్ర ప్రభుత్వము ఇప్పటికి సుమారు మూడు పర్యాయములు అనగా 1999,2000, 2006 లో ప్రాంతీయ ఉపకార్యాల యమును స్థాపించుటకు ప్రతిపాదించుకున్నది కానీ ఇంతవరకు సఫలీక తము కాలేదన్నారు. ప్రస్తుతము రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ రాష్ట్రము లోని 10 జిల్లాలకు 7 ప్రోవిడెంట్ ఫండ్ కార్యాలయాలు ఉంటె ఆంధ్ర ప్రదేశ్‌లోని 13 జిల్లాలకు కేవలము 4 ప్రోవిడెంట్ ఫండ్ కార్యాలయాలు మాత్రమే ఉన్నవి.

తెలంగాణ రాష్ట్రములో రెండు ఉప ప్రాంతీయ కార్యాలయ ములు ఉంటె ఆంధ్ర ప్రదేశ్ లో మాత్రమూ ఒకటి ఉన్నదన్నారు. మంత్రివర్యులకు విన్నవిం చునది ఏమనగా కేంద్ర ప్రభుత్వము ప్రతి పాదించిన ఉప ప్రాంతీయ కార్యాలయములలో ఒకదానిని కర్నూలులో స్థాపించవలసినదిగా కోరారు..



కేంద్ర మంత్రిని కలిసిన బుట్టారేణుకా

మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలి



బేతంచెర్ల, జనవరి 3,మనం న్యూస్ : బి.జె.పి.ప్రభుత్వం యస్. సి వరీ్గకరణకుచట్టబద్ధత కల్పించేందుకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఢిల్లీ కి అఖిలపక్షాన్ని తీసుకెళ్లి ఎస్సీ వర్గీకరణ చేయాలని యం ఆర్ పి యస్ జిల్లా కార్యదర్శి జల్లా శ్రీనువాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.5 రోజుల పాటు నిరాహార దీక్షలకు మందకృష్ణ మాదిగ చేసేందుకు సిద్ధపడే క్రమంలో కె.సి.ఆర్ ప్రభుత్వం అరెస్ట్ చేయడం దౌర్భాగ్యమైన చర్య అని, అరెస్ట్ కు నిరసనగా పాత బస్టాండ్ లో కె. సి. ఆర్ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపిన అనంతరం తహశీల్దార్ కు వినతి పత్రం ఇచ్చి,మందకృష్ణ మాదిగ ను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యకుడు గిడ్డయ్య, పట్టణ అధ్యక్షుడు సుందర రాజు, నారాయణ, జయరాజు, శివ, రాముడు, బద్రి తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఉన్నతాధికారులు



నందికొట్కూరు రూరల్, జనవరి 3,మనం న్యూస్ : అల్లూరు గ్రామంలో రెండవ రోజు బుధవారం జరిగిన జన్మభూమి, మాఊరు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. టీడీపీ ఇంఛార్జి మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో. ముఖ్య అతిథిగా రాయలసీమ ఐ జీ మహమ్మద్ ఇక్బాల్ పాల్గొనడంతో. అందరూ సంతోషం వ్యక్తం చేశారు. జన్మభూమి లో మంజూరు అయిన ఇరవై రేషన్ కార్డులు, ఇరవై కొత్త పెన్షన్లు ఐ జి చేతుల మీదుగా పంపిణీ చేశారు.అలాగే వివిధ సమస్యలపై వంద వరకు వినతిపత్రాలు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మండల అధ్యక్షుడు వీరం ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మి, నోడల్ అధికారులు సత్యం,తహశీల్దార్ వెంకటేష్,సి ఐ వెంకట రమణ, అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, వి ఆర్ ఓ లు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జన్మభూమి, మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



పెద్దకడ బూరు,జనవరి03(మనంన్యూస్):- ప్రభుత్వం అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని పీఆర్‌టీయు మండల ప్రధాన కార్యదర్శి ధనసుంజ పేర్కొన్నారు.బుధవారం స్థానిక విద్యవనరుల కేంద్రంలో ఎంఈఓ మోహినుద్దీన్ చేతుల మీదుగా పీఆర్‌టీయు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మండల పీఆర్‌టీయు నాయకులు సుప్రసాద్,గోపి,నబి,రఘురాం,నాగరాజు,రాజేంద్ర, శేఖరప్ప,శ్రీరాములు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 4)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

విందులు, వినోదాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగంలో జీతభత్యాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో అదనపు బాధ్యతలు మీద పడతాయి. ప్రమోషన్ ఊరిస్తుంది. కోర్టు కేసు వాయిదా పడుతుంది. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

కొన్ని ముఖ్యమైన పనులు నెమ్మది మీద పూర్తవుతాయి. దూర ప్రాంతాల్లో ఉన్న సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో బదిలీకి అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు కానీ ఖర్చులు పెరుగుతాయి. బంధువులు ముఖం చాటేస్తారు. ఆరోగ్యం జాగ్రత్త. వహించాలి. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఆదాయం తగ్గే సూచనలున్నాయి. స్థాన చలనానికి అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమలకు మాత్రం ఇది సమయం కాదు. జీవిత భాగస్వామి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. ఉద్యోగంలో పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

కోర్టు కేసులు మీకు అనుకూలంగా పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో వాదోపవాదాలకు దిగకండి. ప్రేమ వ్యవహారాలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

స్నేహితులు మిమ్మల్ని పొగడి పని చేయించుకుంటారు. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆర్థికంగా సమయం అనుకూలంగానే ఉంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇల్లు కొనాలనుకుంటారు.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

బంధువుల రాకపోకలు ఎక్కువవుతాయి. శుభకార్యాల్లో పాల్గొంటారు. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆదాయానికి తగ్గట్టుగా ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం పెరిగే సూచనలున్నాయి. ఉద్యోగంలో మార్పునకు ప్రయత్నం చేస్తారు. సమీప బంధువుల మాటలు మిమ్మల్ని బాధిస్తాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఖర్చులు తగ్గించుకుని పొదుపు చేయడానికి ప్రయత్నిస్తారు. ఉద్యోగం మారడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ఖర్చులు పెరుగుతాయి. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లల నుంచి సమస్యలు ఎదురవుతాయి. దూర ప్రయాణాలకు సిద్ధమవుతారు. ప్రేమలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు బాగుంది.

బలిజ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

- **సీనియర్ జర్నలిస్టులకు బలిజ సంఘం ఘన సన్మానం**

బనగానపల్లె రూరల్, జనవరి, 3 మనం న్యూస్ : బనగానపల్లె పట్టణంలోని బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయంలో మండల బలిజ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, రామసుబ్బయ్య, వెంకటయ్య, పుల్లయ్య, సుబ్బారెడ్డి, పలుకూరు రమేష్, కిషోర్, రామదాసు రెడ్డి ల ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఏపీయూడబ్ల్యూజే 60 వజ్రోత్సవ వేడుకల్లో సీనియర్ జర్నలిస్టులు ఆదినారాయణ, రాజశేఖర్, నారాయణస్వామి లకు సన్మానం జరిగింది. అయితే వీరు బనగానపల్లె కు చెందిన వారు కావడంతో బలిజ సంగం వారిని ఘనంగా సన్మానించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా వారిని దుశ్శాలువాలతో, పూలమాలలతో, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. అఅనంతరం



క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రామసుబ్బయ్య మాట్లాడుతూ పత్రికా రంగంలో సీనియర్ జర్నలిస్టులుగా ఆదినారాయణ, రాజశేఖర్, నారాయణ స్వామిలను తమ వంతు బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి నట్లు ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పత్రికా రంగానికి సేవలందించి నందులకు వీరికి గౌరవం దక్కిందని వీరు ముగ్గురు బలిజ సంఘి యులు కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయులను సన్మానించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలుగా నూతన సంవత్సరం సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ జరుపుతున్నా మన్నారు. ముఖ్యంగా బలిజ సంఘి లందరూ ఏకతాటిపై ఉంటే దేన్నయినా సులభంగా సాధించు కోవచ్చని ఆయన అన్నారు. మనలో మనకు బేధాభిప్రాయాలు లేకుండా సర్దుకు పోయే స్వభా వం కలిగి ఉండాలని ఆయన సూచించారు. అప్పుడే సంఘం ముందుకు పోతుందని ఆయన తెలిపారు. కులస్తుల ఆధ్వర్యంలో ముందు ముం దు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. మనలో ఉన్న పేదవారిని గుర్తించి వారిని ఆదుకునే మార్గాలు అన్వేషించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బనగానపల్లె మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కుల వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎ.పి.యు.డబ్ల్యూ.జె. నూతన కమిటీ ఎన్నిక

నంద్యాల (క్రైం), జనవరి03, మనంన్యూస్ :నంద్యాల ఎ.పి.యు. డబ్ల్యూ. జె.నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. .బుధవారం స్థానిక శోభపంక్షన్ హాల్ లో జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ లాల్ అధ్యక్షత ఈ కార్యక్రమం జరిగింది.టిడిపి ముఖ్యనేత ఎ.వి.సుబ్బారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై ప్రసంగించారు. ఎ.వి.సుబ్బారెడ్డిని గౌరవ అధ్యక్షుడుగా జిల్లా కమిటి ఎన్నుకుంది.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విలేఖరుల సంక్షేమం కోసం కృషిచేస్తానని,త్రీబుల్ బెడ్ రూమ్ ప్లాట్ ల విషయం ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామి ఇచ్చారు.జిల్లా అధ్యక్షుడు అంబన్న



మాట్లాడుతూ ఎ.పి.యు.డబ్ల్యూ. జె. యూనియన్ జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేసే యూనియన్ అని పేర్కొన్నారు. అరవై సంవత్సరాల సంబరాలు జరుపున్న ఎకైన జర్నలిస్టుల యూనియన్ ఒక్క ఎ.పి.యూ.డబ్ల్యూ. జే దక్కుతుందని చెప్పారు. నంద్యాల అధ్యక్షుడు,కార్యదర్శులుగా మదు, సాయివర్మలను జిల్లా కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . నూతన కమిటిలో ఉపాధ్యక్షులు గా ప్రదీప్ సాల్మన్ రాజ్,అర్షద్,అరుణ్, జావిద్,సహాయ కార్యదర్శులుగా రాజునాయక్, చంటి,మహేష్, నాగవర్దన్ రెడ్డి, ట్రెజరీ గా మద్దిలేటి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజ్‌కుమార్ రెడ్డి సభ్యులుగా తదితరులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పసుపలేటి జనార్దన, జనార్ధన్ రెడ్డి, శశిశేఖర్ శర్మ,శ్రీనివాసులు,నాగప్రసాద్,రవి శర్మ జిల్లా కమిటి సభ్యులు హుస్సేన్, ధరణి కిషోర్, ఈరన్న,సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే 128 వ జయంతి వేడుకలు

రుద్రవరం, జనవరి 03, మనం న్యూస్: మండల పరిధిలోని బీరవోలు ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరప్రసాద్ మాట్లాడుతూ సావిత్రి భాయి భారతీయ సంఘసంస్కర్త, ఉపా. ధ్యాయిని మరియు రచయిత్రి . ఆమె నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతిరావు పూలే భార్య కులమతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి. ఆమె ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రి భర్తతో పద్యం 1848 జనవరి ఒకటిన పూణెలో మొట్ట మొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించారు. కుల వ్యవస్థకు, పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా ఆమె విశ్వసించారు. నూతన వస్తు కోసం ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి సమర్థంగా పోరాటం చేశారు. ఆమె గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమం బీరవోలు గ్రామ సర్పంచ్ లక్ష్మీకాంత్ యాదవ్, గ్రామ మహిళలు పాల్గొన్నారు

అమృత సైకాలజికల్ కౌన్సిలింగ్ హెచ్ఆర్‌డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దిగారి అక్కన్న

కర్నూలు, సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు స్థానిక అమృత సైకాలజికల్ కౌన్సిలింగ్ హెచ్ఆర్‌డి సెంటర్ నందు ఘనంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దిగారి అక్కన్న అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిసియసి యస్‌టి రాష్ట్ర అధ్యక్షుడు బి. లక్ష్మినరసింహ హాజరై నివాళ్లు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యావ్యాప్తికి ఆమె చేసిన కృషికి ప్రభుత్వం జయంతిని నిర్వహించడంమైనది అని, పూలే మొట్ట మొదటి ఉపాధ్యాయులరాలు అని, స్త్రీల వ్యక్తిత్వన్ని ఆత్మ గౌనవాన్ని నిలబెట్టిందని, ప్రతి స్త్రీ సంస్కృతిని ఆమెనుండి నేర్చుకివాలని, భారత దేశం ఆమెను ఆదునిక విద్యా వరప్రధాయినిగా కీర్తించిందని అన్నారు.

యువత కు మీరు స్ఫూర్తి కావాలి : టీజీ భరత్

కర్నూలు, జనవరి 03, మనం న్యూస్ : యువ క్రీడాకారులు లో స్ఫూర్తి నింపి వారి ఆదర్శంగా తీసుకోవాలని యువ పారిశ్రామిక వేత్త టి.జీ భరత్ అన్నారు. బుధవారం రాజా సభ్యులు టీ.జీ నివాసంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులకు టీ. షరట్స్ లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పొట్టలలో పథకాలు లో రాణిచే జిల్లా లో యువత కు ఆదర్శం గా ఉండాలి అన్నారు. ఈనెల 5 నుంచి 7 వరకు శ్రీకకుళం జరేగా రాష్ట్ర స్థాయి పోటీలలో వీజైత లు గా రావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘము కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా యోగా సంఘం ప్రెసిడెంట్ రవికుమార్ లు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు



పత్తికొండ, జనవరి 03, మనంన్యూస్ : ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని జడ్పీటీసీ సుకన్య, ఎంపీపీ రాజేశ్వరి అన్నారు. 5వ విడత జన్మభూమిలో భాగంగా.. బుధవారం మండల పరిధిలోని చక్రాళ్లలో సర్పంచ్ శ్రీరాములు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల మంజూరు చేస్తున్నారన్నారు. అలాగే రైతులకు రుణమాఫీ, పొదుపు మహిళలకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. అయితే వీటిలో ఇంకా ఎవరికైనా పథకాలు ధరి చేరకుంటే.. వారిని గుర్తించి న్యాయం చేసేందుకు ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు, పింఛన్, ఇల్లు లేకుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అలాగే రుణమాఫీ కింద రూ.50వేలు మాఫీ అయిన వారికి రుణ పత్రాలు అందజేశారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీదేవి, ఈఓఆర్డీ ఏలిషా, హౌసింగ్ ఏఈ గోపినాథ్, ఇరిగేషన్ ఏఈ సూర్యప్రకాష్, పీఆర్ ఏఈ భద్రన్న, తెలుగుదేశం నాయకులు వినోద్, బబ్లూ, రామూర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శోకసంద్రంలో కోత్తపేట







రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు




హొళగుంద, జనవరి 3(మనంన్యూస్)మండల పరిధిలో నెరణికితాండ గ్రామ పంచాయతీలో మజర గ్రామమైనా కోత్తపేట గ్రామానికి చెందిన ఏడుగురు రోడ్డు ప్రమా దంలో దుర్మరణం కావడంతో గ్రామంలో శోకసంద్ర చాయాలు అలుము కున్నాయి. బ్రతుకు తెరవు కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు నెలల క్రితం వలస వెళ్లి తమ గ్రామానికి టిప్పర్ వ్యాన్లో తిరిగి వస్తుండగా బుధవారం చిన్న హోతురు గ్రామ సమీపంలో వ్యాన్ టైర బరసస్ట్ కావడంతో వ్యాన్ బోల్తా పడింది. ప్రమాదంలో హనుమంతమ్మ (16),గోవింద మ్మ(50)బళ్లారి శేకమ్మ(55),నారాయణప్ప(35),కొసిగి నరసమ్మ(48),కోసిగి శంక్రమ్మ(43), చిన్నమంగమ్మ (40),మృతి చెందారు. మరో13మంది తీవ్రంగా గాయపడ్డారు అందులో శ్రవంతి అనే బాలిక పరిస్థితి విషమంగా ఉంది. బాలి కర్నూలుకు తరలించారు. ప్రస్తుతం బాలికను ఐసిఓలో ఉంచారు. ఒక్క సారిగా ఏడుగురు దుర్మరణం కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రజలు కన్నీర్ మున్నీరైయ్యరు.జరిగిన రోడ్డు ప్రమాదం విషయం తెలుసుకున్నా వివిధ పార్టీ నాయకులు అధికారులు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వెంటనే వారీని ఆదుకోవాలని ప్రభుత్వంను కోరారు.

సావిత్రిబాయి పూలేను అదర్శంగా తీసుకోవాలి

పత్తికొండ, జనవరి 03, మనంన్యూస్ : పట్టణంలో అభ్యుదయ మాహిళ కళశాలలో బి.సి.నాయకులు అస్పరి శ్రీనివాసులు అధ్వర్యంలో సావ్రిత్రి బాయి పూలే 187 జయంతిని జరుపుకున్నారు సావ్రిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించిన అనంతరం ఎ.పి.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శారదాదేవి మాట్లాడుతూ సతీసహగమనం వ్యతిరే కంగా మరియు వితంతు పునఃర్వివాహల కొరకు అసమాన బ్రహ్మణనిజ వ్యవస్థ కు వ్యతిరేకంగా బలమైన ఉద్యమన్ని నడిపారని ప్రతి మాహిళ సావ్రిత్రి బాయి పూలే ను అదర్శంగా తీసుకొవాలని అన్నారు ఎస్. నాగరత్నమ్మ మాట్లాడుతూ కళాశాల స్థాపన అర్థికా స్వలాభం కొసం కాక ప్రతి విద్యార్థిని యొక్క విద్యప్రగతి కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థిని లను ప్రతిభవంతులు గా తీర్చిదిడమే కళాశాల లక్ష్యం అన్నారు అనంతరం ఉపాధ్యాయునిలకు సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు ,కళాశాల బాలికలు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే జయంతి

కర్నూలు, జనవరి03, మనం న్యూస్: సావిత్రిబాయి పూలే జయంతి పురష్కరించుకొని బుధువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ కార్యకర్తలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సొమిశెట్టి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త ఆడుగు జాడల్లో నడుస్తూ, బుడుగు, బలహిన వర్గాల వారికోసం ఎంతోగాను పాటుపడిందని, మహిళ విద్యాభివృద్ధికి ఆమె ఎంతోగాను కృషి చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి శ్రీనివాసులు, కుర్వనాగేష్, కృష్ణారావు, బివి రమణ, వెంకటేష్, రవికుమార్ తదితరలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకోండి

గూడూరు, జనవరి 03, మనం న్యూస్: ప్రభుత్వ పథకాల కోసం అర్హులై ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని నగరపంచాయితీ చైర్ పర్సన్ ఇంధిరాసు భాషిణి తెలిపారు. బుధవారం నగరపంచాయితీ పరిధిలోని 3 వార్డులో కౌన్సలర్ జులుపాల వెంకటేశ్వర్లు, 13 వార్డులో చైర్ పర్సన్ ఇంధిరాసుభాషిణి అధ్యక్షతన జన్మభూమి-మాఊరు సభ నిర్వహించగా కార్యక్రమంలో నగరపంచాయితీ కమీషనర్ నయీామ్ అహమ్మద్, వైధ్యాదికారి నారాయణ పాల్గొన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్, రేషన్ కార్డులు, చంధ్రన్న కానుకలను లబ్దిదారులకు అందజేసారు. సమావేశంలో మహిళ అధికారులు గర్భిణి స్త్రీలకు శ్రీమంతం చేసి పసుపు, కుంకుమ పూలను వారి అందజేసారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలు



ఎమ్మిగనూరు అర్బన్3(మనంన్యూస్): ప్రజల వద్దకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేర్చడమే జన్మభూమి లక్ష్యమని చైర్ పర్సన్ సాయ సరస్వతి అన్నారు. బుధవారం పట్టణంలోని 6, 7వార్డు నందు జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయసరస్వతి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి అందేలా చూస్తామన్నారు. చంద్రన్న కానుకలను , రేషన్‌కార్డులను, పింఛన్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శివశంకర్, రంగస్వామి గౌడు, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



ఎమ్మిగనూరు టౌన్3(మనంన్యూస్): భారతీయ సంఘ సంస్కర్త రచయిత్రి, ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 187వ పుట్టిన రోజు వేడుకలను బుధవార వివిధ ప్రైవేట్ కళాశాలలు, ప్రజాసంఘాలు ఘనంగా నిర్వహించాయి. బీజేపీ పట్టణ అధ్యక్షులు లలిత్‌కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి అంజినమ్మ, మహిళా మోర్చ నాయకురాలు రాజేశ్వరి, ఉపాధ్యక్షులు శివదాస్, ఎంఆర్ శ్రీనివాసులు, ఉసేని, పట్టణ ప్రధాన కార్యదర్శి రవి, అంజి, నాగరాజు పాల్గొన్నారు. అలాగే బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షులు నరసన్న ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా, వెంకటేషం, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక వైష్ణవి డిగ్రీ కళాశాలలో చైర్మన్ లింగప్ప ఆధ్వర్యంలో, సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ వేణుగోపాలం, ప్రిన్సిపల్ కమలసూజత, ఆధ్వర్యంలో సావిత్రిబాయి 187వ జయంతి వేడుకులు నిర్వహించారు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మినరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో మహిళా జూనియర్ కళాశాల నుండి సోమప్ప సర్కిల్ వరకు మహిళలతో రన్‌ఫర్ ఉమెన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రకెక్కారన్నారు. 2వేల మంది మహిళలకు ఉచితంగా ఆశ్రమం ఎర్పాటు చేసి విద్యను భోదించారన్నారు. ప్రతి స్త్రీ విద్య నేర్చుకోవడం ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దేశంలో మహిళలకు విద్యవలనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని, రాజ్యాధికారం సాధ్యమయినప్పుడే మహిళ సాధికారిత సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, చంటి, షఫి, లింగ, ప్రసాద్, రవి, బతకన్న, దేవదానం, మద్దిలేటి , రంగస్వామి, అబ్రం, సాంసోన్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్వాకొండలో దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం

సంజామల, జనవరి 03, మనం న్యూస్ : మండల పరిధిలోని ఆళ్వాకొండ గ్రామంలో బుధవారం రాత్రి హజరత్ దస్తగిరి స్వామీ పండుగను ముస్లిం సోదరులు జరుపుకున్నారు.దర్గా వద్దకు వచ్చి చెక్కర,మలిదా,పూలసా రెలు, గ్రామమంత మేళా తాళల తో ఉరే గింపు చే సారు,జెండాను గ్రామ మంత ఊరేగింపు చేశారు.మతాల కతీతంగా భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుకున్నారు.



ప్రజల వద్దకే పాలన

పర్యాటక శాఖ మంత్రి అఖిల ప్రియ


ఎద్దుల బండిమీద జన్మభూమి కార్యక్రమానికి హాజరవుతున్న మంత్రి



చాగలమర్రి , జనవరి 03, మనం న్యూస్ : ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 వ విడుత జన్మభూమి, మా ఊరు కార్యక్రమాన్ని మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో మంత్రి అఖిల ప్రియ ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి అఖిల ప్రియ మాట్లాడుతూ ప్రజల సమస్యల తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా ప్రజల వద్దకే పాలన అనేరీతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టారని, ఇలాంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని ముఖ్యమంత్రి సమయ స్పూర్తితో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి కార్యక్రమాలను చేపట్టారని మంత్రి తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యంగా పింఛన్ లు, రేషన్ కార్డులు, రహదారులు, డ్రైనేజి, గృహ నిర్మాణానికి సంబం. దించి మాత్రమే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని వీటి పైన కూడా సీఎం చంద్రబాబు నాయుడు అతి త్వరలోనే అందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రాబోయే 6వ విడుత జన్మభూమికంతా పింఛన్ లు, రేషన్ కార్డులు తదితర ఎలాంటి లేవు, రాలేదు, అనే విధంగా అన్ని సమకూర్చుతామని మంత్రి తెలిపారు. అంతకముందు ముత్యాలపాడు గ్రామానికి చేరుకున్న మంత్రికి మండల టీడీపీ నాయకులు, అపూర్వ స్వాగతం పలికారు. ఎద్దులబండ్లపై మంత్రిని ఊరేగింపుగా ముత్యాలపాడు పురవీధుల గుండా జన్మభూమి కార్యక్రమ స్థలానికి చేరారు. అనంతరం మంత్రి అఖిల ప్రియ గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు. గ్రామంలో కొత్తగా మంజూరైన 32 రేషన్ కార్డులు, 65 పింఛన్ లను పంపిణీ చేశారు. మండలంలోని చంద్రన్న భీమా పథకం కింద మంజూరు అయినటువంటి చెక్కులును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బీవీ రామిరెడ్డి, నోడల్ అధికారి సంజీవరాజు, తహశీల్దారు మాలకొండయ్య, ఎంపీడీవో రాణెమ్మ, విద్యుత్ ఏడీఏ హరినాయక్, ఎంపీపీ భాగ్య లక్ష్మి, టీడీపీ కన్వీనర్ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు జగదీశ్వరరెడ్డి, రామిరెడ్డి, నాగరాజు, స్వామిరెడ్డి, దస్తగిరి, మం డల వ్యవసాయాధికారి అబ్దుల్ హక్, ఎంఈవో అనురాధ, డిప్యూటీ తహశీల్దారు కేశల్ రెడ్డి, హౌసింగ్ ఏఈ మద్దిలేటి, ఉపాధిహామి ఏపీవో రామసుబ్బయ్య, సర్పంచ్ స్వప్న,

జన్మభూమిని బహిష్కరించిన సాంబగల్ గ్రామస్తులు


గ్రామస్థులతో సమావేశమైన తహశీల్దార్

ఆదోనిరూరల్, జనవరి3 (మనం న్యూస్): కొన్ని ఏళ్లుగా పొలాలకు వెళ్లే రస్తా విషయంలో నెలకొన్న సమస్యకు పరిష్కార మార్గం చూపాలని అనంతరమే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సాంబగల్ గ్రామస్థులు ఈ కార్యక్రమాన్ని భహిష్కరించారు. బుధవారం మండల పరిధిలోని సాంబగల్ గ్రామంలో ఏపిడి మల్లేశ్వరి బృందం పర్యటించి జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం మాకు అవసరం లేదు, గత కొన్నేళ్లుగా పూర్వం నుంచి ఉన్న రస్తాను కొంత మంది క బ్జాచేసి ఆక్రమించుకున్నారని ముందుగా దాన్ని పరిష్కరించిన తరువాతే ఈ కార్యక్రమం చేపట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామ సర్పంచ్ లక్ష్మి, దస్తగిరి, ఎంపిటిసి మా ధవి, మాజి సర్పంచ్ బాలరాజు ఆద్వర్యంలో నిరసన తెలిపారు. ఎంతకీ గ్రామస్థులను నోడల్ అధికారి డి.డి రమణయ్య, ఏపిడి మల్లేశ్వరిలు శాంతింపజేసినప్పటికి వారి మాట పట్టించుకోకుండా సమస్యలు ఉన్న ప్రాంతంలో బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో అధికారులు చేసేదేమి లేక విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ స్పందించి నియోజకవర్గ అభివృద్ధి అధికారి డ్వామా పి.డి పుల్లారెడ్డి, ఆదోని తహశీల్దార్ శ్రీనాధ్‌కు విషయం తెలియజేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఫోన్‌లో తెలిపారు. హుటాహుటిన పి.డి, తహశీల్దార్ ఆ గ్రామానికి చేరుకొని సవస్యపై ఆరా తీసి ఇరువర్గాలను కలిపి విషయంపై చర్చించారు. తక్షణమే రికార్డు ప్రకారం ఉన్న విధంగా సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నోటీసులు జారీ చేసి ఖబ్జాదారులు స్వతహాగా అంగీకరిస్తే సరే లేని ఎడల చట్టపరమైన చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇరువర్గాలు ఇందుకు సమ్మతించడంతో సమస్య సద్దుమణిగింది. అనంతరం కార్యక్రమాన్ని కొనసాగించారు. అలాగే మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో తహశీల్దార్ శ్రీనాధ్ బృందం చిన్నపెండెకల్‌లో ఎంపిడివో కృష్టియానమ్మ బృందం, పెద్దపెండెకల్‌లో ఎంఈవో శివరాముల బృందం పర్యటించి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్‌డి రామాంజినేయులు, తాలుకా సిఐ దైవప్రసాద్, ఎస్సై సునీల్‌కుమార్, ఎన్‌ఆర్‌ఈజిఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, వ్యవసాయ, వెటర్నరి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గ్రామస్థులతో సమస్య తెలుసుకుంటున్న తహశీల్దార్ శ్రీనాధ్

నత్తనడకన అండర్ బ్రిడ్జి పనులు

కర్నూలు (కార్పొరేషన్), జనవరి 03, మనం న్యూస్ : ఏళ్ల తరబడి కళలు గన్న కృష్ణానగర్ అండర్ బ్రిడ్జి పనులు ఎట్టకేలకు ఉప ముఖ్యమంత్రి కేయి కృష్ణమూర్తి ప్రారంభించారు. బ్రిడ్జి పనులు సకాలంలో పూర్తి చేస్తే అక్కడి ప్రజలు ఎంతో సంతోషపడుతారన్నారు. రైళ్ల రాకపోకలతో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండేది. ఎట్టకేలకు బ్రిడ్జి పనులు రూ.4 కోట్లతో గత సంవత్సరం అక్టోబర్ 24 వ తేదిన ఉప ముఖ్యమంత్రి కేయి కృష్ణమూర్తితో పాటు మరో ముగ్గురు మంత్రులు ఈ బ్రిడ్జి పనుల కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి సాక్ష్యాత్తు జిల్లా ఇన్చార్జి మంత్రి అచ్చెన్ననాయుడు, శాసనమండలి చైర్మన్ చక్రపాణియాదవ్, పురపాలక పట్టణాభివృద్ధి, నీటి సరఫరా, పట్టణ ప్రణాళిక మంత్రి నారాయణ లు హాజరయ్యారు. అయితే నిధులు పుష్కలంగా ఉన్న ఈ పనులు సాగడం లేదు. దీంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. అధికారులు ఈ విషయంలో చర్యలు తీసుకోకపోవడం పై పలు విమర్శలకు దారి తీస్తున్నాయి. రూ.4 కోట్ల నిర్మాణ పనులలో ఇంత జాప్యం అయితే కోట్లాది రూపాయల పనులు ఏవిధంగా చేస్తారోనని ప్రశ్నిస్తున్నారు. డిప్యూటీ సీఎం ప్రారంభించిన ఈ బ్రిడ్జి పనులే ఈ విధంగా ఉంటే నగరంలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులు ఏవిధంగా ముందుకు సాగుతున్నాయో తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన అధికారులు పనుల విషయంలో చాచ్చారం చేస్తున్నారు. బ్రిడ్జి పనులు పూర్తయితే రాకపోకలకు ఎంతో సులభం అవుతుంది. పనులను ప్రారం భించిన సంవత్సరం అయినా... ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉండడం గమనార్హం. పనులు పూర్తికాకపోవడంతో కృష్ణానగర్ నుండి హై వే కు వెళ్లేందుకు చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తుంది. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ఈ బ్రిడ్జి పనులను త్వరతగతిపన పూర్తి చేయాలని ప్రజా సంఘాలు ఆందోళన చేపడుతున్నప్పటికి ఉన్నతాధికారులు స్పంధించకపోవడం విడ్డూరంగా ఉంది. నిత్యం వేలాది వాహనాలు తిరిగే ఈ ప్రాంతం పట్ల అధికారులు చిన్న చూపు చూస్తున్నారని, పనులు పూర్తి చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నా



అధికారులు చెవికి ఎక్కడం లేదు. అండర్ బ్రిడ్జి పనులు పూర్తి చేసే విషయంలో జాప్యం చేయకుండా రెండు వైపుల పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


బ్రిడ్జి పనులు

కాంట్రాక్టర్‌ల నిర్లక్ష్యం :

అండర్ బ్రిడ్జి పనులు టెండర్ ద్వారా దక్కించుకున్న ఇద్దరు కాంట్రాక్టర్ లు ఈ పనులను సమయం లోపల పూర్తి చేయాల్సి ఉండగా గడువు ముగిసిన జాప్యం చేయడంలో ఆంతర్యమేమిటోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీనిపై అధికారులు కూడా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. బిర్లాగేట్ నుండి బ్రిడ్జి వరకు ఒక కాంట్రాక్టర్, బ్రిడ్జి అవతలి నుండి జాతీయ రహదారి వరకు మరో కాంట్రాక్టర్ టెండర్ దక్కించుకున్నారు. అయినా పనులను పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ జాప్యం చూపుతున్నారు.

బ్రిడ్జి అవతల రోడ్డు విస్తరణ పనులు నత్తనడకన నడుస్తున్న బ్రిడ్జి బిర్లాగేటు వైపు మాత్రం ఎటువంటి పనులు ప్రారంభం కాలేదు. ఎందుకు అన్న అనుమానాలు ప్రజల్లో తలెత్తున్నాయి. ఈ పనులు సాగకపోవడంపై అధికారులు సుముఖంగా లేరా లేదా కాంట్రాక్టర్ లు ముందుకు రావడం లేదా అర్థం కావడం లేదు. కాలపరమితిలో ఈ పనులు పూర్తి చేస్తారా లేదా అన్న అనుమానాలు తలెత్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పంధించి బ్రిడ్జి పను లు త్వరతగతిన పూర్తి చేయాలని అక్కడి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు.

గొడవలు వద్దు...సంక్షేమమే ముద్దు

అర్హులైన ప్రతి వారికి సంక్షేమ పథకాలు అమలు

జన్మభూమి-మాఊరులో ఎమ్మెల్యే యం.మణిగాంధి


ఫారం ఫండ్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గూడూరు, జనవరి 03,మనం న్యూస్: గ్రామాల్లో రాజకీయ గొడవలకు దూరంగా ఉండి ప్రజా సంక్షేమం వైపు అడుగులు వేయాలని అడుగులు వేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే యం. మణిగాంధి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఐదవ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని కే.నాగలాపురం గ్రామంలో సర్పంచు కే. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగే జన్మభూమి సభలో ఎమ్మెల్యే మణిగాంధి, మాజి ఎమ్మెల్యే కొత్తకోటప్రకాష్‌రెడ్డి, నియోకవర్గ డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున, అగ్రికల్చర్ జేడి ఉమామహేశ్వరమ్మ, టీడీపీ సీనియర్ నాయకలు డి సుందరాజు, జన్మభూమి కార్యక్రమం ప్రత్యేక అధికారి కళ్యాణ్ పాల్గొన్నారు. జన్మభూమి సభలో ముందుగా గ్రామాల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ఇంకా చేయవలసిన పరోగతిపై సమావేశంలో చర్చ జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మణిగాంధి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా తెలుగు దేశం సేవలందిస్తు వంద శాతం సంక్షేమ పథకాలే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. డిప్యూటి కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని ఇందులో ఎటువంటి రాజకీమ ప్రమేయం లేదని, సభలో పథకాల అమల్లో రాజకీయ జోక్యం ఉందని ఓ ఫిర్యాదు దారుడు అడిగిన ప్రశ్నకు ఆయన బదులు ఇచ్చారు. ప్రతి ఫిర్యాదుదారులకు సంబంధించిన దరఖాస్తులు ఆన్‌లైన్ రిజిష్టర్లో తప్పక నమోదు చేసి ఉంటామని విడతల వారిగా పథకాలు అందుతాయని వారు చెప్పారు.

ఇంటి పట్టా స్థలాలను చూపించండి సార్

తమకు 20 ఏళ్ళ క్రితం ఇంటి నివాస స్థలం పట్టాను ప్రభుత్వం మంజూరు చేసిందని అయితే అదికారులు స్థలం గుర్తించకుండా జాప్యం చేస్తున్నారని జన్మభూమి వేధిక ముందుకు నాగలాపురం గ్రామానికి చెందిన సురమ్మ, ఎల్లప్ప వాపోయారు. అదికారుల చుట్టు ఎన్ని సార్లు తిరిగిన తమకు న్యాయం చేయడం లేదని వారు చెప్పడంతో డిప్యూటి కలెక్టర్ కలుగజేసుకొని 15 రోజుల్లో సమస్యకు న్యాయం చేయాలని తహసీల్దార్ శివశంకర్ నాయక్‌కు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన జనక్మభూమి మాఊరు కార్యక్రమంలో నలుగురు గర్భిణి మహిళలకు శ్రీమంతం, నలుగురు అన్న ప్రసన్నాలను అందజేసారు.

గృహ నిర్మాణాలలో జాప్యం చేస్తే రద్దు చేస్తాం: డీఈ

ఎన్‌టీఆర్ గృహ పథకం కింద మంజూరైన లబ్దిదారులు నిర్మాణాల్లో జాప్యం చేస్తే వాటిని రద్దు చేసి ఇతరుల పేరు మీదుగా మంజూరు పత్రాలను ఇస్తామని హౌసింగ్ డీఈ బాలవెంకటరెడ్డి జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో లబ్దిదారులకు స్పష్టం చేసారు. మండలంలో కేవలం అర్ధ శాతం మాత్రమే ఇళ్ళ నిర్మాణాలను ప్రారంభించారని మిగితా లబ్దిదారులు ఇళ్ళను నిర్మించుకునెందుకు ఆసక్తి చూపడం లేదన్నారు. జనవరి చివరిలోపల ఇళ్ళ నిర్మాణాలను ప్రారంభించకుంటే వాటి రద్దు చేస్తున్నట్లు ఎన్‌టార్ గృహ పథకం కింద లబ్ధి పొందిన కుటుంబాలకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ నాగేశ్వరెడ్డి, పీఆర్ ఏఈ రాంమోహన్, వ్యవసాయ అధికారిణి మాధురి, వెలుగు ఏపీఎమ్ శ్రీనివాసగౌడు, ఏపిఓ విజరాణి, పంచాయితీ సెక్రెటరి లక్ష్మినాథ్, ఎంపీటీసీ బజారి గూడూరు టీడీపీ నాయకులు హనుమంతు, పెంచికలపాడు సుంకయ్య, తధితరులు పాల్గొన్నారు.


చంద్రన్న కానుకలు, కొత్త పింఛన్, రేషన్ కార్డులు పంపిణీలో ఎమ్మెల్యే


మీ గడపకు చేర్చేందుకే జన్మ భూమి-మా ఊరు

మంత్రి భూమా అఖిల ప్రియ

రుద్రవరం, జనవరి 03,మనం న్యూస్: మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో బుధవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి భూమా అఖిల ప్రియ అధ్యక్షతన జరిగింది. బుధవారం జన్మభూమి కార్యక్రమం ప్రతిజ్ఞ తో ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను మీగడపకు చేర్చేందుకు చేపట్టిన బృహత్తర కార్యక్రమం జన్మభూమి మాఊరు అని అన్నారు. జన్మభూమి ఐదో విడత కార్యక్రమం ద్వారా ప్రజలు ప్రభుత్వం చుట్టూ తిరగాల్సిన రోజులు పోయాయి, ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల ముందుకు వస్తుందని , మీ సమస్యలు మీ ఇంటికి వచ్చి ప్రభుత్వం పరిష్కరిస్తుందని దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రియల్ టైం గవర్నెన్స్ ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని ఆమె తెలియజేశారు. మీ సమస్య గురించి మీరు ఫిర్యాదు చేయకముందే తెలుసుకొని పరిష్కారం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా చంద్రబాబు నదుల అనుసంధానం చేశారని, కృష్ణా గోదావరి నదుల అనుసంధానం చేసిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. అలాగే ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు వ్యాధులకు సేవలు అందిస్తున్నామని ఆమె అన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద పేద ప్రజలకు పెన్షన్ ఇస్తూ, పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సాయం చేస్తున్నామని ఆమె తెలియజేశారు. పేద విద్యార్థులకు స్కాలర్షిప్ డబ్బును నేరుగా విద్యార్థుల ఖాతాలలో జమ చేస్తున్నామని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కోసం, రైతుల కోసం అహర్నిశలు కష్టపడి ఏకైక చంద్రబాబేనని ఆమె అన్నారు. ఆయన పేదరికం లేని సమాజం నిర్మించడం కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రం సహక రించకపోయినా రైతు సాధికారిక సంస్థలను ఏర్పాటుచేసి రైతు రుణా లను మాఫీ చేయడం జరిగిం దని అన్నారు. 200 రూపాయలలు పెన్షన్ను 1000 రూపాయలు, 500 పెన్షన్లను 15 వందలకు పెంచి ప్రతి నెల ఒకటవ తేదీన వారి ఇండ్లకు వెళ్లి పెన్షన్ ఇవ్వడం జరుగుతుంద న్నారు. వైద్యరం గంలో పెనుమా ర్పులు తీసుకు వచ్చి తల్లి బిడ్డ పథకం, బాలామృతం వంటి పథకాలతో మహా ప్రస్థానం వరకు ప్రభుత్వమే బాధ్యతగా చేస్తుందని ఆమె అన్నారు. కార్పొరేషన్ల ద్వారా అన్ని వర్గాలవారికి అభివృద్ధి చెందేందుకు ఆర్థికంగా నిలబడేందుకు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. చివరగా ప్రజల శ్రేయస్సే చంద్రబాబు ధ్యేయం అని ఆమె అన్నారు. అనం తరం గ్రామంలో రైతు రథాలు మంజూరైన రైతులకు ఆమె రైతు రథాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్‌యార్డ్ చైర్మన్ బి.వి.రా మిరెడ్డి, నోడల్ ఆఫీసర్ సోమ శివారెడ్డి, విద్యుత్ ఏ. డి. హరినాయక్, ఎంపీడీవో నీరజ, తహసీల్దార్ శివ రాముడు, పశువైద్య సంచాలకులు వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి ప్రసాద రావు, హౌసింగ్ ఏఈ రాజరఘువర్మ, పంచాయతీ రాజ్ ఏఈ మదన్మోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రామ కృష్ణ నాయక్, ఉపాధి హామీ ఏపీవో వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షుడు పత్తి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ రంగనాయకుల, ఎర్ర ప్రతాపరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, టిడిపి నాయకులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు



ప్రమాదాల నియంత్రణపై గ్రామస్తులకు అవగాహన

గూడూరు, జనవరి 03, మనం న్యూస్ః కే నాగలాపురం పోలీసు స్టేషన్ పరిధిలోని బళ్లారి-కర్నూలు హైవేపై మలుపులు ఉన్న ప్రాంతాల్లో ఎస్సై సి. మల్లికార్జున ప్రమాదపు సూచిక బోర్డులను ఏర్పాటు చేసారు. బుధవారం కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో కర్నూలు రూరల్ సీఐ నాగరాజు యాదవ్, ఎస్సై మల్లికార్జున రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రమాదాలు జరగకుండ తీసుకోవలసిన జాగ్రతలను గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనల ప్రకారం వాహనాలు నడిపితే ఎటువంటి ప్రమాధాలు జరగవని వారన్నారు. అతీగా మధ్యం సేవిండం, ద్విచక్రవాహన దారులు హెల్మెట్ దరించకపోవడం వంటి కారణాలతోనే ప్రమాధాలకు కారణమని వారు గుర్తు చేసారు. రోడ్డు మార్గంలో మలుపులు ఉన్న చోట ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు పోలీసుకు తెలియజేయడంతో వెంటనే ప్రమాదపు సూచక బోర్డులను ఎరాటు చేసినట్లు ఎస్సై తెలిపారు. సిఐ నాగరాజు యాదవ్‌తో పాటు ఉల్లిందికొండ ఎస్సై, ఓర్వకల్ ఎస్సై మరియు పోలీసులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించడానికే జన్మభూమి

కోసిగి, జనవరి 03 (మనం న్యూస్) : ప్రజలు ఎదుర్కొనుచున్న సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించడానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహి స్తుందని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ ఛైర్మన్ బీటీ నాయుడు అన్నారు. బుధవారం కోసిగి మండల పరిధిలోని జుమ్మలదిన్నె గ్రామంలో ఇంఛార్జి తహశీల్దార్ రజినీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో, కామనదొడ్డి గ్రామంలో ఎంపీడీఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జన్మ భూమి కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్లో సర్పంచులు అయ్యమ్మ, నరసింహులు గౌడ్ అధ్యక్షతన అధికారులు నిర్వహించారు. ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని మొద లెట్టారు. ఆయా గ్రామాల్లోని ప్రజలకు ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులు, పింఛన్ల జాబితాను చదివి వినిపించారు. మంజూరైన వారికి వీలైనంత త్వరలో వాటి ఫలాలను అందించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అనంతరం జుమ్మలదిన్నె గ్రామంలోని సమావేశంలో బీటీ నాయుడు మాట్లాడారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తున్నారని ఆయన చెప్పారు. అలాగే విద్యార్థుల కు స్కాలర్ షిప్ లు కూడా పొదుపు సంఘాల ద్వారా వారివారి ఖాతాల్లో జమ చేయిస్తు న్నాడని ఆయన తెలిపారు.

అంతేగాక అర్హులైన పేద ప్రజలకు యం టీ ఆర్ గృహ కల్పనా కింద పక్కా ఇళ్లను నిర్మించి ఇవ్వడం జరిగింద న్నారు. అన్ని విధాలుగా అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేసిన ఘనత నారా చంద్రబాబు కే దక్కిందని బీటీ చెప్పారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ అయ్యన్న, ఏఓ. గోపాల్, ఎంఈఓ ఆంజనేయులు, ఇంజనీర్లు రమణ, అనుమంతు, యుగంధర్ రెడ్డి, ఏపీఎం రమేష్, ఏపీఓ మనోహర్, పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, వైద్యాధికారులు, ఐసీడీయస్ సిబ్బంది తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పండుగలా జన్మభూమి- మా ఊరు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు, జనవరి 03, మనంన్యూస్ : ఐదవ విడత జన్మభూమిలో భాగంగా గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ భవనంలో జన్మభూమి-మా ఊరు గ్రామ సభల నిర్వాహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై పత్రికా విలేఖరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత జన్మభూములకు భిన్నంగా ఈ జన్మభూమి కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా నిర్వహించి సంక్షేమ ఫలఅలను పేదలకు అందిస్తున్నామన్నారు. 2వ తేది 122, మూడవ తేది 128 గ్రామ సభలు నిర్వహించి పేద ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడంతో పాటు అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు, చంద్రన్న బీమా, వడ్డీలేని రుణాలను అందించామన్నారు. మార్చి 1వ తేది నుంచి నూతన పెన్షన్లకు సంబంధించిన మొత్తాలు చేతికందిస్తామన్నారు. అన్ని గ్రామ సభల్లో వెటర్నరీ, ఆరోగ్య శిబిరాలు, ఏర్పాటు చేశామన్నారు. ఈ విడత జన్మభూమిలో 27,940 రేషన్ కార్డులు, 5,019 ఇళ్ల పట్టాలు, రూ.20.47 కోట్ల వడ్డీలేని రుణాలు, చంద్రన్న బీమా కింద రూ.8.42 కోట్లు, చంద్రన్న స్కాలర్‌షిప్ ల కింద రూ.14.17 కోట్లు, సంక్షేమం కింద రూ.60.26 కోట్ల రుణాలు, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా రూ.5.96 కోట్లు, బీసీ సంక్షేమం కింద రూ.77.34 కోట్లు, మైనార్టీ శాఖ ద్వారా రూ.18.96 కోట్లు, కాపు కార్పొరేషన్ ద్వారా రూ.28.30కోట్ల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేయనున్నామన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులందరినీ జన్మభూమి కార్యక్రమాలలో భాగస్వాములు చేసి పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి రోజు టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తున్నామన్నారు. తుగ్గలి మండలం, పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో ఆర్అండ్‌బీ రహదారి మినహా మిగిలిన అన్ని ప్రదేశాల్లో జన్మభూమి గ్రామ సభలు విజయవంతం అయ్యాయని కలెక్టర్ తెలిపారు. అలాగే ఈ నెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి గ్రామ సభలో జలవనరుల అభివృద్ధి అంశంపై చరిచనున్నట్లు కలెక్టర్ వివరించారు. వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి మొదటి దఫా కింద 0.65టీఎంసీల నీటిని, సిద్దాపురం చెరువుకు విడుదల చేసస్తామన్నారు. ఈ ప్రాజెక్టు 25వేల ఎకరాలకు సాగునీరు అందుతోందని, ఆరుతడి పంటలు వేసుకునేందుకు రైతులకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సీపీఓ ఆనంద్ నాయక్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు ..

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఈ నెల 7 వ తేది జిల్లా పర్యటనలో ఆత్మకూరు మండలం సిద్దాపురం రానున్న సందర్బంగా బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్, బారికేడింగ్ ను పటిష్టంగా ఏర్పాటు చేయాలని ఆర్అండ్‌బీ ఎస్ఈ ని ఆదేశించారు. కాన్వాయ్ లో వైద్యులు, అంబులెన్స్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. నిరంతర విద్యుత్ పాటు జనరేటర్ ను అందుబాటులో ఉంచాలని ట్రాన్స్ కో ఎస్ఈ ని ఆదేశించారు. ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, కర్ర సాము, ఆర్చరీ, టెన్నికాయిట్ తదితర క్రీడా పోటీలను ఏర్పాటు చేయాలని డీఎస్‌డీవో రంగోలి పోటీలను ఏర్పాటు చేయాలని ఐసీడీఎస్ పీడీ, కోలాటం, తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డీఈవో లను ఆదేశించారు. సిద్దాపురం వద్ద జలహారతి కి ఏర్పాట్లు చేయాలని జలవనరులు, నీరు చెట్టు, వాటర్ బడ్జెట్, తెలుగుగంగ, ఎస్ఆర్బీసీ తదితర వాటికి సంబంధించి థీం బెస్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ ప్రసన్న వెంకటేష్, డీఎఫ్‌వో శెల్వం, డీఆర్వో శశిదేవి, డీఆర్డీఏ డ్వామా పీడీ లు రామకృష్ణ, పుల్లారెడ్డి తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎల్లార్తిలో గాదిలింగప్పతాత విగ్రహం ధ్వంసం

హొళగుంద, జనవరి 3(మనంన్యూస్)మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో బుధవారం గుర్తు తెలియని దుండగులు గాదిలింగప్పతాత మఠంలో ఉన్నా విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని కురువ సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. శివ శరణు గాదిలింగప్పతాత విగ్రహాన్ని ధ్వంసం చేయడం సహించరాని విషయం అన్నారు. ఇందుకు కారకులైన వారిని వెంటనే పట్టుకుని శిక్షించాలని కురువ సంఘం నాయకులు పోలీసులను కోరారు.

నేడే శ్రీ నీలకంఠేశ్వర స్వామి రథోత్సవం



ఎమ్మిగనూరు అర్బన్3(మనంన్యూస్)ఃమహిమలు గల దేవుడిగా పిలిచే శ్రీ నీలకంఠేశ్వరస్వామి రథోత్సవం నేడు అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ జాతర నెలరోజులపాటు జరుగుతుంది. నేడు సాయంత్రం తేరుబజారులో వేలాదిగా తరలివచ్చిన భక్తుజన సందోహం మధ్య రథోత్సవం నిర్వహించబడును. 400ఎళ్ల చరిత్ర కలిగిన ఈ జాతరకు ప్రత్యేకత ఉంది. చేనేతలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో ఆ కుటుంబాలకు చెందిన వారికి శివలింగం కనిపించినట్లు దానిని ప్రతిష్టించినట్లుగా వివిధ కథనాలు వినిపిస్తున్నాయి. అలాగే అప్పటి రాజులు 55 అడుగుల ఎత్తులో ఉన్న రథాన్ని తయారు చేయించినట్లు, రథానికి ఉన్న చక్రాలే 10అడుగుల వరకు ఉన్నట్లు అంతేగాక ఉత్సవ వైభవాన్ని తెలుపుతూ రథం నాలుగు వైపుల చెక్కిన దేవతామూర్తుల శిల్పాలు అనాటి రాజపాలనకు గుర్తుగా నిలుస్తాయని ప్రచారం. ఆ రథంను ఉత్సవం రోజున బయటకు తీసి అందంగా అలంకరించి దేవతామూర్తులను అందులో ప్రతిష్టించి ఉత్సవాలు జరుగుతాయి. ప్రతి ఎటా పుష్యమాసం పౌర్ణమి నుండి మొదలవుతున్న ఉత్సవాలు వచ్చే పౌర్ణమితో ముగుస్తాయని. మహిమానిత్వం గల శ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర నుంచి వేలాది భక్తులు తరలివచ్చి దర్శించుకుంటారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ గట్టిబందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ ప్రసాద్ తెలిపారు.

ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : జిల్లా కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు,జనవరి 03,మనం న్యూస్:ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ సత్యనారా యణ అన్నారు.ఐదవ విడుత జన్మభూమి కార్యక్రమం లో భాగంగా బుధవారం రెండవ రోజు పాత బస్తీ 6 వ వార్డు లో జన్మ భూమి మా ఊరు కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు.నగర ఎమ్మెల్యే యస్ వి మోహన్ రెడ్డి.నగర పాలక సంస్థ కమిషనర్ హరినాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు ప్రవేశ పెట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం భద్రత కల్పిస్తుందన్నారు.సమాజ వికాసం కుటుంబం వికాసం ద్వారా ప్రజలకు అవసరం అయ్యే 20 అంశాలను అందుబాటులోకి తీసుకువచ్చి ఆదాయవనరులు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని,ఈ విడుత జన్మభూమిలో కొత్తగా 28 వేల పెన్షన్ లు పొదుపు మహిళలకు 25 కోట్ల వడ్డీలేని రుణాలు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద అందరికి గృహాలు మంజూరు చేస్తున్నామన్నారు.అందరికి రొండవరోజు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య అంశంపై అవగాహన కల్పించడంతో పాటు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చంటి బిడ్డలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.చంద్రన్న బీమా ద్వారా 8 ,9 ,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి 1200 రూపాయలు చొప్పున రూ. 25 కోట్లు పంపిణీ చేయనున్నారు.జన్మభూమిలో తీసుకున్న ప్రతి అర్జీ పరిష్కారం చూపేందుకు ప్రయత్నిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.సంక్షేమ ఫలాలు అందడంలో సమస్యలు వస్తే 1100 ఫోన్ చేయాల్సిందిగా సూచించారు.నగర ఎమ్మెల్యే యస్ వి మోహన్ రెడ్డి మాట్లాడుతూ నగరాభివృద్ధికి 300 కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.అంచెలంచెలుగా వీధులన్నిటిని సుందరీకరిస్తున్నామన్నారు. పేదవాళ్ల సొంతింటి కల నెరవేర్చేందుకు హౌసింగ్ ఫర్ ఆల్ కింద దారకస్తులు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం ఐ సి డి ఎస్ ఆధ్వరంలో గర్బిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు.

అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

బయాలజీ

1. పురుషుల్లో ఊపిరితిత్తుల సంకోచ - సడలికలకు తోడ్పడే అవయం ఏది?
1) గ్రసని 2) వాయునాళం
3) పక్కటెముకలు 4) విభాజక పటలం

2. ప్రయోగశాలల్లో ఉపయోగించే లిట్మస్ పేపర్‌ను దేనితో తయారుచేస్తారు?
1) మష్‌రూమ్స్ 2) డయాటమ్స్
3) లైకెన్లు 4) వృక్ష ప్లవకాలు

3. కార్బోహైడ్రేట్ల జీర్ణక్రియ ఎక్కడ ప్రారంభమవుతుంది?
1) నోరు 2) ఆహార వాహిక
3) జీర్ణాశయం 4) చిన్న పేగు

4. మైటోకాండ్రియాలను కణశక్తి భాండాగారాలు అని పిలుస్తారు? ఇవి కింద పేర్కొన్న వాటిలో దేనిలో లోపించి ఉంటాయి?
1) కేంద్రక పూర్వజీవులు
2) పక్వ ఆర్‌బీసీలు
3) నిజకేంద్రక జీవులు 4) 1, 2

5. హృదయ స్పందన, వాంతులు, తుమ్ములు, దగ్గు, మింగడం లాంటి చర్యలు మెదడులోని ఏ విభాగం ఆధీనంలో ఉంటాయి?
1) మజ్జాముఖం (మెడుల్లా అబ్లాంగేటా)
2) వెన్నుపాము
3) అనుమస్తిష్కం 4) మస్తిష్కం

6. భూమిని శుభ్రపరిచే జీవులు (స్కావెంజర్స్ ఆఫ్ ఎర్త్) అని వేటిని పిలుస్తారు?
1) శైవలాలు 2) బ్యాక్టీరియా
3) డయాటమ్స్ 4) వృక్ష ప్లవకాలు

7. సుగంధ ద్రవ్యాలుగా ఉపయోగించే లవంగాలు మొక్కలోని ఏ భాగానికి చెందినవి?
1) ఆకులు 2) కాండం 3) మొగ్గలు
4) ఎండిన విప్పారని పూమొగ్గలు

8. ఎరాయిడ్లలో పరాగ సంపర్కానికి సహాయపడేవి ఏవి?
1) నత్తలు 2) తేనెటీగలు
3) పాములు 4) మౌత్‌లు

9. పక్షులు, గబ్బిలం రెండూ ఎగిరే జీవులే. కానీ, ఆ రెండింటికి మధ్య భేదం?
1) విభాజక పటలం
2) గుండెలో నాలుగు గదులు
3) రెక్కలు 4) మెదడు

10. లైసోజోమ్‌లు ఎక్కువగా ఉండే కణాలు?
1) ఎర్రరక్త కణాలు 2) విసర్జక కణాలు
3) గ్రంథి కణాలు 4) జీర్ణక్రియ కణాలు

11. వృక్ష కణంలో మాత్రమే ఉండే కణాంగాలు ఏవి?
1) గాల్జీ సంక్లిష్టాలు
2) మైటోకాండ్రియా
3) ప్లాస్టిడ్లు 4) ఫ్లాస్మిడ్లు

12. ఆకర్షణ పత్రాలు, ఫలాలు.. పసుపు, నారింజ రంగులో ఉండటానికి కారణం?
1) ల్యూకోప్లాస్టులు 2) అమైలోప్లాస్టులు
3) క్రోమోప్లాస్టులు 4) క్లోరోప్లాస్టులు

13. కిందివాటిలో క్రోమోజోమ్‌లకు సంబంధించిన క్రియ ఏది?
1) శరీర పెరుగుదల 2) శ్వాసక్రియ
3) శోషణం 4) అనువంశికం

14. DNAలో ఉండే RNAలో లేనిది ఏది?
1) అడినిన్ 2) గ్వానైన్
3) థైమిన్ 4) సైటోసీన్

15. m-RNA సంశ్లేషణ చెందే విధానాన్ని ఏమంటారు?
1) ప్రతికృతి 2) అనువాదం
3) ట్రాన్స్‌లోకేషన్ 4) అనులేఖనం

16. వేరు కొనలో ఒక కణం నుంచి 128 కణాలు ఏర్పడటానికి ఎన్ని సమ విభజనలు జరగాలి?
1) 128 2) 127
3) 64 4) 32

17. కణ విభజనలోని ఏ దశలో DNA రెట్టింపు అవుతుంది?
1) G-1 దశ 2) S-దశ
3) G-2 దశ 4) మధ్యస్థ దశ

18. క్షయకరణ విభజనలో పారగతి జరిగే దశ?
1) డిప్లోటీన్ 2) జైగోటీన్
3) పాకిటీన్ 4) డయాకైనసిస్

19. కణజాల వర్ధనం అనే భావన గురించి పేర్కొన్నవారు?
1) హమ్‌మిస్టర్ 2) హాబర్‌లాంట్
3) హన్‌స్టయిన్ 4) హన్నిగ్

20. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారుచేయడానికి కావాల్సిన పదార్థం?
1) అగార్-అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

21. కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వ రేఖ

22. జతపరచండి
కణజాలం
i) స్థూలకోణ కణజాలం
ii) దృఢ కణజాలం
iii) దారువు
iv) పోషక కణజాలం
విధులు
a) నిర్జీవ యాంత్రిక కణజాలం
b) సజీవ యాంత్రిక కణజాలం
c) నీటి రవాణా
d) ఆహార పదార్థాల రవాణా
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-c, iv-d
3) i-d, ii-c, iii-b, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

23. మొక్కల్లో పార్శ్వ వేర్లు దేని నుంచి ఉద్భవిస్తాయి?
1) బాహ్యచర్మం 2) అంతశ్చర్మం
3) పరిచక్రం 4) దవ్వ

24. కాస్పేరియన్ మందాలు ఉండటం దేని ముఖ్య లక్షణం?
1) పరిచక్రం 2) బాహ్యచర్మం
3) అంతశ్చర్మం 4) దవ్వ

25. పారిశ్రామికంగా ఏ మొక్క నుంచి బెండును ఉత్పత్తి చేస్తున్నారు?
1) యూకలిప్టస్ 2) ఓక్ వృక్షం
3) రావి 4) వెదురు

26. బెండు కణాల్లో ఉన్న కణ కవచం దేనితో నిర్మితమవుతుంది?
1) సెల్యులోజ్ 2) కైటిన్
3) సుబరిన్ 4) క్యూటిన్

27. ఆపిల్‌లో తినగలిగే భాగ స్వరూపం?
1) మధ్య ఫలకవచం 2) బీజదళాలు
3) పుష్పాసనం 4) అంత: ఫలకవచం

28. జీడి మామిడి పలంలో తినగలిగే భాగం స్వరూపం?
1) బీజ కవచం 2) పుష్పాసనం
3) మధ్య ఫలకవచం 4) పుష్పవృంతం

29. కొన్ని ఫలాలు వాటి తినగలిగే భాగాలకు సంబంధించి సరైన జత?
ఎ) మృదుఫలం - వంగ - పూర్తి ఫలం
బి) హెస్పరీడియం - నిమ్మ - అంతరఫల కవచంపైన ఉండే రసయుత కేశాలు
సి) టెంక ఉన్న ఫలం - కొబ్బరి - కణ ద్రవయుత అంకురచ్ఛదం
డి) లోమేంటం - చింత - పూర్తి పటం
1) ఎ, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

30. అతిపెద్ద పుష్పాలను ఉత్పత్తి చేసే వేరు పరాన్నజీవి మొక్క?
1) స్ట్రైగా 2) రఫ్లీషియా
3) ఒరబాంకి 4) సాంటలమ్

31. సాంటలమ్ ఆల్బ్.. చిన్న మొక్క దశలో ఏ విధంగా ఉంటుంది?
1) సంపూర్ణ కాండ పరాన్న జీవి
2) సంపూర్ణ వేరు పరాన్నజీవి
3) పాక్షిక వేరు పరాన్న జీవి
4) పాక్షిక కాండ పరాన్న జీవి

32. హ్యూగోడీవ్రీస్.. మొదటిసారిగా ఉత్పరివర్తనాలను దేనిలో గమనించారు?
1) మొక్కజొన్న 2) ఈనోథీరా
3) డ్రాసోఫిలా 4) బార్లీ

33. జతపరచండి
ఫైటో హార్మోన్లు
i) జిబ్బరెల్లిన్లు ii) ఆక్సిన్లు
iii) ఇథిలీన్ iv) సైటోకైనిన్లు
ప్రభావం
a) రిచ్‌మాండ్ లాంగ్ ప్రభావం
b) ట్రిపుల్ అనుక్రియ పెరుగుదల
c) బార్లీ విత్తనాలు మొలకెత్తడం
d) అగ్రాధిక్యత
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-b, ii-d, iii-c, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-d, iii-b, iv-a

34. బ్యాక్టీరియాలో జన్యు పున:సంయోజనం (ప్రత్యుత్పత్తి) ఎన్ని విధాలుగా జరుగుతుంది?
ఎ) సంయుగ్మం బి) జన్యు పరివర్తనం
సి) జన్యు వాహనం
1) ఎ, బి, సి 2) ఎ
3) బి, సి 4) ఎ, సి

35. నిశ్చితం (A): పూతికాహార బ్యాక్టీరియాలను ప్రకృతిలోని పారిశుధ్య పనివారు అని పిలుస్తారు.
కారణం(R): ఇవి పరిసరాలను పరిశుభ్రం చేస్తాయి.
1) (A), (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A), (R)లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

36. జతపరచండి.
వైరస్ రకం
i) బ్యాక్టీరియోఫాజ్ ii) మైకోఫాజ్
iii) జైమోఫాజ్ iv) సయనోఫాజ్
దాడి చేసే అతిథేయి
a) శిలీంధ్రాలు
b) సయనో బ్యాక్టీరియాలు
c) బ్యాక్టీరియాలు d) జంతువులు
e) ఈస్ట్
1) i-b, ii-e, iii-a, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-c, ii-a, iii-c, iv-b

37. నిశ్చితం (A): వైరస్‌లను న్యూక్లియో ప్రొటీన్ రేణువులు అంటారు.
కారణం (R): ఇవి ప్రొటీన్లు, కేంద్రకామ్లాలతో తయారవుతాయి.
1) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ
2) (A) , (R) లు సరైనవి, (A)కు (R) సరైన వివరణ కాదు
3) (A) సరైంది కానీ, (R) సరైంది కాదు
4) (A) సరైంది కాదు కానీ, (R) సరైంది.

38. జతపరచండి.
జాబితా-1
i) హైడ్రోపోనిక్స్
ii) బాష్పోత్సేక నిరోధం
iii) స్టోటో ఎక్టివ్
iv) గర్డలింగ్ ప్రయోగం
జాబితా-2
a) ద్రవోద్గమంలో దారువు పాల్గొంటుందని నిరూపించడం
b) పత్ర రంధ్రాలు మూసుకోవడాన్ని ప్రేరేపించడం
c) మృత్తికా రహిత మొక్కల వర్ధనం
d) పత్ర రంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
e) పత్రరంధ్రాలు తెరుచుకోవడాన్ని ప్రేరేపించడం
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-c, ii-d, iii-b, iv-a
4) i-c, ii-a, iii-b, iv-d

39. ఇటీవల ప్రపంచ ఆరోగ్య సంస్థ యాంటీ బయోటిక్స్ ఔషధాలను (వినియోగ అవసరాలను బట్టి) ఎన్ని రకాలుగా వర్గీకరించింది?
1) యాక్సెక్ గ్రూప్ (అమాక్సి సిలిన్)
2) వాచ్ గ్రూప్ (సిప్రోఫ్లోక్సాసిన్)
3) రిజర్వ్ గ్రూప్ (కొలిస్టిన్, సెవలోస్పోరిన్)
4) పైవన్నీ

40. జతపర్చండి
పరాన్న జీవులు
i) ఎంటమీబా హిస్టోలిటికా
ii) ట్రిపనోమా గాంబియన్సీ
iii) ప్లాస్మోడియం వైవాక్స్
iv) వుచరేరియా బ్రాన్‌కాఫ్టి
వ్యాధులు
a) అతి నిద్ర
b) అమీబిక్ డిసెంట్రీ
c) మలేరియా
d) ఆంత్రాక్స్
e) బోదకాలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-a, iii-d, iv-e
3) i-b, ii-a, iii-c, iv-e
4) i-c, ii-b, iii-d, iv-e

41. జతపరచండి
జాబితా-1
i) హెర్పటాలజీ ii) ఇక్తియాలజీ
iii) ఫ్రినాలజీ iv) ఇథాలజీ
జాబితా-2
a) మెదడు అధ్యయనం
b) చేపల అధ్యయనం
c) సరీసృపాల అధ్యయనం
d) ఆవరణ శాస్త్రం
e) జంతువుల ప్రవర్తన అధ్యయనం
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-c, ii-b, iii-a, iv-e
3) i-c, ii-b, iii-a, iv-d
4) i-c, ii-a, iii-b, iv-e

42. కిందివాటిలో ముఖ బాహ్య జీర్ణక్రియ ఉన్న జీవి ఏది?
1) బొద్దింక 2) సముద్ర నక్షత్రం
3) జలగ 4) పైలా

43. కిందివాటిలో సరికాని జత ఏది?
ఎ) ఎడ్రినలిన్ - బీపీకి కారణమైన హార్మోన్
బి) ఆక్సిటోసిన్ - పాల ఉత్పత్తికి తోడ్పడే హార్మోన్
సి) థైరాక్సిన్ - చిరుకప్ప రూప విక్రియకు తోడ్పడుతుంది
1) ఎ, బి, సి 2) బి
3) ఎ, సి 4) ఎ, బి

44. ప్రాణాంతకమైన (మాలిగ్నెంట్) మలేరియాకు కారణం?
1) ప్లాస్మోడియా మలేరియే
2) ప్లా-పాల్సీపెరం
3) ప్లా-ఓవేలి 4) ప్లా-వైవాక్స్

45. కిందివాటిలో టైఫాయిడ్ లక్షణం కానిది ఏది?
1) లో పల్స్‌రేట్, హై ఫీవర్
2) పొత్తి కడుపులో నొప్పి, హైపల్స్‌రేట్
3) లో పల్స్‌రేట్‌తోపాటు తరచుగా మల విసర్జన
4) 1, 2

46. బోదకాలు వ్యాధి దేనివల్ల వస్తుంది?
1) ప్రోటోజువా పరాన్నజీవి
2) బ్యాక్టీరియా 3) వైరస్
4) హెల్మింథిస్ పరాన్నజీవి

47. కిందివాటిలో బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి ఏది?
ఎ) హన్‌సన్స్ డిసీజ్
బి) మీజిల్స్ సి) ఎల్లో ఫీవర్
డి) లాక్‌జా ఇ) ఊపింగ్‌కాఫ్
ఎఫ్) ఫ్లూ
1) ఎ, డి, ఇ 2) ఎ, బి, సి
3) ఎ, డి, ఎఫ్
4) ఎ, బి, సి, డి, ఇ, ఎఫ్

48. జతపరచండి.
ఆల్కలాయిడ్స్ మొక్కలు
i) ఎల్ఎస్‌డి a) ఎరిత్రోక్సైలాన్
ii) కెఫిన్ b) కాఫియా అరాబికా
iii) కొకైన్ c) కెన్నాబిస్
iv) హసిస్ d) ఎర్గాట్
e) కమెల్లియా సయనెన్సిస్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-b, ii-c, iii-d, iv-c

49. పొగాకు నుంచి లభించే నికోటిన్ దేన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజపరుస్తుంది?
1) డోపమైన్ 2) అడ్రినలిన్
3) హిస్టమిన్ 4) సెరటోనిన్

సమాధానాలు

1) 4;	2) 3;	3) 1;	4) 4;
5) 1;	6) 2;	7) 4;	8) 1;
9) 1;	10) 4;	11) 3;	12) 3;
13) 4;	14) 3;	15) 4;	16) 2;
17) 2;	18) 3;	19) 2;	20) 1;
21) 2;	22) 2;	23) 3;	24) 3;
25) 2;	26) 3;	27) 3;	28) 4;
29) 3;	30) 2;	31) 3;	32) 2;
33) 4;	34) 1;	35) 1;	36) 4;
37) 1;	38) 3;	39) 4;	40) 3;
41) 2;	42) 2;	43) 2;	44) 2;
45) 2;	46) 4;	47) 1;	48) 2;
49) 2.			

సావిత్రి భాయి పూలే 187వ జయంతి వేడుకలు





కర్నూల్, జనవరి 03, మనం న్యూస్ : కృష్ణకాంత్ ప్లాజా జిల్లా వైసిపి కార్యాలయంలో నిర్వహించారు. వైఎస్సార్సీపి బిసి విభాగం రాష్ట్ర రాష్ట్రా కార్యదర్శి దేవపూజ ధనుంజయ అధ్యక్షతన , కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు బివై.రామయ్య, ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుడు బివై రామయ్య మాట్లాడుతూ. మహిళల హక్కుల కోసంపోరాటంచేయటం సామాజిక బాధ్యతగా చేపట్టిన వీర వనిత సావిత్రి బాయి పూలే అని అన్నారు. సమాజపు కట్టుబాట్లను ఆధిపత్యవర్గాలను ధిక్కరించి పేద వర్గాల హక్కుల కోసం పోరాటం చేశారని ఆయన అన్నారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలని ఆయన కొనియాడారు. వైఎస్సార్సీపి బిసి విభాగం రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయ మాట్లాడుతూ ఆనాడే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారని గుర్తు చేశారు. దేశంలొ విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళ ఉపాద్యాయురాల సావిత్రి భాయ్ పూలే అని, మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు ఆశ్రయం కల్పించారు. సత్యసోధక్ సమాజ్ ‌సామాజిక, ఆధ్యాత్మిక సంస్థను ప్రారంభించి, సత్యసోధన కోసం ఉద్యమాన్ని నడిపారు . అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. సావిత్రిబాయి సంఘ సంస్కర్తగా ఎన్నో సేవ కార్యక్రమాలు అందించారని ఆయన అన్నారు. శ్రీమతి సావిత్రి బాయి పూలే 187 వ జయంతి సందర్భంగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు పేషెంట్స్ కి పండ్లను పంపకం చేయ్యటం జరిగింది ఈకార్యక్రమంలో ఖిఖ్కి నాయకులు రాజేంద్ర ప్రసాద్ నాయుడు. శ్రీనాథ్ ఫిరోజ్ బాషా జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయకుమారి. సలోమీ. మంగమ్మ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

ఆరోగ్యమే ఆనందం




గోనెగండ్ల జనవరి 03(మనం న్యూస్) : ఆరోగ్యమే ఆనందమని ఆరోగ్యాన్ని రక్షించుకోవడం తెలియని వారు చాలా మంది ఉన్నారని డాక్టర్ జి చంద్రకాంత్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవాకింద పేద ప్రజలకు వారి కుటుంబాలకు వర్తిస్తాయని ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీకింద 2 లక్షల రూపాయలు గౌర్నమెంటు అందిస్తుందని గౌర్నమెంట్ ఉద్యోగస్తులకు గౌర్నమెంట్ వైద్య సేవలు అందుతాయని 30ఎకరాలు భూమి ఉన్న పై బడి ఉన్న వారికీ ఎన్టీఆర్ వైద్యా సేవ వర్తించవని.ఇలాంటి వారు ఆరోగ్య రక్ష కింద మీసేవ కి వెళ్ళి 1200 రూపాయలు చలన చెల్లిస్తే వారికి సంవత్సరానికి 2 లక్షలు వైద్యం ఆరోగ్య రక్షా కింద వర్తిస్తుందని.104లు ఒక్క నియోజక వర్గానికి నెలలో 28రోజులు ప్రతి గ్రామానికి ఉచిత మందులు అందిస్తాయని.102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ద్వారా గౌర్నమెంటు హాస్పటలలో ప్రసవించిన గర్భవతలకు ఎన్టీఆర్ కిట్టి అందించి తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ఉచితంగా గ్రామాలలో వదిలి పెట్టి రావడం అలాగే గోనెగండ్ల ప్రభుత్వ హాస్పటలలో ఇదివరకు లేనివిదంగా వైద్యము అందిస్తున్నాము హాస్పటలలో 19రకాలైన టెస్టులు వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించి దానికి తగ్గట్టు వైద్యం గోనెగండ్ల (పిసి)నే అందిస్తుందని.ఇక్కడ కానీ పెద్ద కేసులను మాత్రమే కర్నూల్ ప్రభుత్వ హాస్పటలకు పంపించడం జరుగుతుందని.మండలంలోనే మంచి వైద్యం అందిస్తున్నామని.డాక్టర్ జి చంద్రకాంత్ యాదవ్ ఈ సమావేశంలో చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమములో అంగన్ వాడి వర్కర్స్ ఆశ వర్కర్లు పాలుగోన్నారు.

ఇచ్చిన హామీలు ఆమలు అయ్యాయా తెలపండి

సిపియం జిల్లా మహాసభల పోస్టర్ విడుదల

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి టి. రాముడు



జన్మభూమి సభను నిలిపి వేస్తున్న సిపియం నాయకులు

కర్నూలు, జనవరి 03, మనం న్యూస్:ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన 22 హామీలు ఆమలు చెశారా లేదా తెలపండి అని, 26 వ వార్డు కృష్ణ నగర్‌లో 5 జన్మభూమి సభలో ముఖ్య అతిధిగా హజరైన ఎరాస్ ప్రతాప్ రెడ్డి ప్రసంగాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుల అడ్డుకున్నారు.ఈ సందర్భంగా రాముడు మాట్లాడుతూ హామీలు అమలు చేయలేని ప్రభుత్వం గురించి మాకు అనవసరం, ఎంత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు అనే దానికి సమాదానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బాబు వస్తే జాబు వస్తుందని అన్నారు కాని బాబు వచ్చిన కూడా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని, పోదుపు లక్ష్మి రుణమాఫీ ఎప్పటి లోపు అమలు చేస్తారో తెలపాలన్నారు. కృష్టన నగర్ రైల్యే బ్రిడ్జి ఎప్పటి లోపు పూర్తి చేస్తారో తెలపండి, జన్మభూమి సభ ద్వారా ప్రభుత్వానికి నివెదించాలని వారు డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జన్మభూమి సభలా ఎలా నిర్వహిస్తారు. ప్రజల సమస్యలు పరిష్కరంచిన తరువాతే ఈ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బుధువారం జనవరి 10,11,12 తేదిలలో జరిగే ఆలూరులో జరిగే సిపియం 21 మహసభల వాల్ పోస్టర్ కల్లూరు సూర్యనారాయణ భవన్ నందు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయుకులు సాయిబాబ, సిటి నాయకుడు పుల్లారెడ్డి, మండల నాయకులు కృష్ణా, నాగస్వాములు, శేఖర్, మద్దిలేటి ఎం లక్ష్మయ్య, బాస్కర్ రెడ్డి, వీరన్న, కల్లూరు కాలనీ నాయకుల తదితరులు పాల్గొని జన్మభూమి సభను నిలిపి వేశారు.

ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలి



కాలనీ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం కర్నూలు

శ్రీశైలంప్రాజెక్టు, జనవరి 03, మనంన్యూస్ : ప్రతి ఒక్కరు ఆరోగ్యం, కుటుంబం, సంక్షేమంపై అవగాహన కల్పించుకుని ఆరోగ్య సూత్రాలు పాటించాలని శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాల్యాద్రి తెలిపారు. శ్రీశైలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని రెండోరోజు కూడా నిర్వహించారు. ఆరోగ్యం అంశంపై విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు. అలాగే జన్మభూమి కమిటీ కోఆర్డినేటర్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధ్యాపకులు సీహెచ్.రాజ్‌కుమార్, పి.సౌజన్యలు విద్యార్థులతో కలసి కళాశాల దత్తత గ్రామమైన రాజీవ్ గాంధీ నగర్ కాలనీని సందర్శించి ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రత్యేకంగా గర్బిణీ స్త్రీలు కాన్పులకు తీసుకోవాల్సిన ఆహర విషయములు, ఆరోగ్య జాగ్రత్తలు వివరించి ప్రజలను చైతన్య పర్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి కార్యక్రమంలో కళాశాల తమవంతు పాత్ర పోషిస్తుందని ప్రిన్సిపాల్ మాల్యాద్రి తెలిపారు. రాబోవు రోజుల్లో కూడ ఆయా అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి



రేషన్ కార్డును పంపిణీ చేస్తున్నా ఎంపిడివో మేరి

హొళగుంద, జనవరి 3(మనంన్యూస్) : మండలంలోని ఎండిహళ్ళి,పెద్దగొనేహళ్ గ్రామాల్లో బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు ప్రతిజ్ఞ, ముఖ్యమంత్రి సందేశం ప్రజలకు చదవి వినిపించారు. ప్రభుత్వం మంజూరు చేసినా రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అధేవిధంగా ప్రజలు వినతులు చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి లక్ష్మీ ప్రసాద్, తహశీల్దార్ సతీష్,డిటి రమేష్,ఎంఈఓ మహబూబ్జాన్ వివిధ శాఖ అధికారులు హజరరైయ్యారు.


మహాసభల పోస్టరు విడుదల

ఆత్మకూరు, జనవరి 03 (మనం న్యూస్) : ఈ నెల 10, 11, 12 వ తేదీలలో కర్నూలులో జరిగే సిపియం పార్టీ 21 వ మహాసభల పోస్టర్లను బుధవారం సిపియం పార్టీ కార్యదర్శి ఏసురత్నం, నాయకులు రణధీర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపియం పార్టీ ప్రజల తరపున పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్ధాయి నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

దేశంలోనే ఆదర్శ గ్రామంగా నిలుపుకుందాం





రుణాన్ని పంపిణీ చేస్తున్న బృందం,యువకులను అభినందిస్తున్న బృందం,ఉపాధి పనులలో మహిళలు

దేవనకొండ జనవరి 03 మనం న్యూస్ః మండల ఫరిదిలోని కప్పట్రాళ్ళ గ్రామాన్ని దేశంలోనే ఆదర్శ గ్రామంగా నిలుపుకుందామని తిరుమల తిరుపతి సివియస్ఒ ఆకె రవిక్రిష్ణ అన్నారు.బుదవారం యన్ఐఆర్డియస్పిఆర్ బృందంతో కలిసి సివియస్ఒ ఆకె రవిక్రిష్ణ కప్పట్రాళ్ళ గ్రమాన్ని సందర్శించారు.గ్రామంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఇటుకల తయారీ కేంధ్రాన్ని పరిశీలించి వాటి గురించి తెలుసుకొని యువతను అభినంచారు.అనంతరం తానా శ్రీ శక్తి భవణం నందు మహిళలు తయారు చేస్తున్న ఫినాయిల్ సర్ఫ్ తదితర విషయాలను పరిశీలించి మహిళలను అభినందించారు.అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల నందు విధ్యార్థులను కలిసి అక్కడ పరిస్థితుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.తిరిగి స్థానిక పిజిబిని సందర్శించి అక్కడ పొదుపు గ్రూపు నహిళలకు మంజూరు అయిన రుణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కర్నూలు యస్పిగా ఉన్న సమయంలో ఆకె రవిక్రిష్ణ కప్పట్రాళ్ళ గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతున్నాడని అందులో బాగంగా ఇప్పటికే గ్రామంలోని ప్రజలు యువకులు ఇతర ప్రాంతాలకు వెళ్ళకుండా గ్రామంలోనే ఉంటూ ఉపాధి చేసుకునే విధంగా మహిళలకు యువకులకు వారికి తగిన విధంగా ఆయా పరిశ్రమలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.వీటన్నింటిని చూసి గ్రామాభివృద్ధికు సహకరిస్తూ కప్పట్రాళ్ళ గ్రామాన్ని ఆక్షన్ గ్రామంగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.దీని ముఖ్య ఉద్ధేశం గ్రామంలోని ప్రతి కుటుంబంలో నిరుధ్యోగులు లేకుండా చూడడమే ధ్యేయమన్నారు.అందుకు తగిన సహాయ సహకారాలు యన్ఐఆర్డియస్పిఆర్ అందిస్తుందన్నారు.అనంతరం సివియస్ఒ ఆకె రవిక్రిష్ణ మాట్లాడుతూ గ్రామంలో ప్రస్థుతం ఉపాధి చేసుకుంటున్న ఇటుకల తయారి యువకులు వాటిపై హైదరాబాద్లో ప్రత్యేక శిణ తీసుకోవడం జరిగిందని అలాగే గ్రామ జ్యోతి ప్రాజెక్టు ఆధ్వర్యంలో మహిళలకు 4రోజులు శిణ తీసుకొని వచ్చారని ఆ సలహా మేరకు వారు ఇక్కడ స్వయమ ఉపాధి చేసుకోవడమే కాక ఇతరులకు కూడ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రానున్న రోజుల్లో వందల మందికి బాసటగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.కాబట్టి గ్రామంలోని ప్రతి ఒక్కరు ఎలాంటి అపోహలకు తావ్వికుండా ఉపాధి అవకాశాలపై మొగ్గు చూపి స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగించుకోవాలని కోరారు.అనంతరం ఓపెన్ స్కూల్ నందు ఉత్తీర్ణత సాధించిన విధ్యార్థినికి ఇంటర్ సర్టిఫికేట్ను అందించారు.ఈ కార్యక్రమంలో యన్ఐఆర్డియస్పిఆర్ సీనియర్ కన్షల్టెంట్ మహమ్మద్ ఖాన్ ప్రాజెక్టు ఇంజనీరు నరసింహన్ ఎపిజిబి రీజనల్ మేనేజర్ రామ సుబ్బయ్య తానా ప్రతినిధి ముప్పాల రాజశేఖర్ యంపిపి రామచంధ్ర నాయుడు గ్రామ జ్యోతి నారాయణ స్థానిక ఎపిజిబి మేనేజర్ ఎ హరిప్రసాద్ యస్ఐ గంగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జొన్నగిరిలో ఘనంగా దేవర ఉత్సవాలు



తుగ్గలి, జనవరి3 (మనం న్యూస్): మండలంలోని జొన్నగిరి, రాంపురం గ్రామాలలో బుధ వారము దేవర ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వెలసిన అమ్మవార్ల దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు చేసారు. పెద్ద ఎత్తున గ్రామ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు కూడా దేవర ఉత్సవాల్లో పాల్గొన్నారు. దేవర ఉత్సవాలకు పలువురు రాజికీయ ప్రము ఖులు హజరయ్యారు. ఇందులో వెఎస్సార్సీపీ అనంతపురం మాజీ ఎంపి అనం త వెంకటరామిరెడ్డి, కర్నూల్ పార్లమెంట్ నియిాజకవర్గ అధ్యక్షులు బీవె రామ య్య, పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్చి వెసీపీ చెరుకుపాలపాడు కంగాటి శ్రీదేవి అలాగే కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ వర్యులు కోట్ల జయసూర్యప్రకాష్రెడ్డి, పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్చి కెయి శ్యామ్ బాబు మరియు వెసీపీ నాయకులు ప్రతాపరెడ్డి, రమణారెడ్డి, ప్రహల్లా దరెడ్డి, మోహన్రెడ్డి, మండల కన్వీనర్ జిట్టా నాగేష్ మరియు పలు రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారమే జన్మభూమి కార్యక్రమం

ఆత్మకూరు, జనవరి 03 (మనం న్యూస్) ః ప్రజా సమస్యల పరిష్కార ం కోసమే ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్పి డిఓ శశికళ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వడ్లరామాపురం గ్రామం లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. రేషన్ కార్డులు, ఫించన్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వినతులను స్వీకరించారు. అలాగే కురుకుంద గ్రామంలో డిప్యూటి తాహశీల్దార్ ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను తీసుకున్నారు. గ్రామస్థులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు.

జన్మభూమిద్వారనే అభివృద్ధిః మాండ్ర

నందికొట్కూరు,03మనంన్యూస్ః తెలుగు దేశం ప్రభుత్యం జన్మభూమిద్యార షే ప్రజలుకు చేరువ ఆవుతుందనిటిడిపి ఇన్ చార్జీ మాండ్ర శివనందరెడ్డి తెలిపారు.నందికొట్కూరుపట్టణంలోని 5వవార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. అర్హతవున్నవారికి అందరికి రేషన కార్డులు ఫించన్లు పంపిణి చేస్తుందనితెలిపారు. టిడిపి చేపట్టిన సంక్షేమ పథకాలగురించి ఆయన వివరించారు ఈకార్యక్రమంలో జడ్పి చైర్మన్ రాజశేఖరుప్రత్యేక అధికారి,చైర్మన్ సుబ్బమ్మ,కమిషనరు తదితరులు పాల్గొన్నరు.

ఘనంగా సావిత్రి బాయి పూలే వేడుకలు



సావిత్రి బాయికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆత్మకూరు, జనవరి 03 (మనం న్యూస్) ః స్థానిక ఎమ్పియుపి సెంట్రల్ పాఠశాలలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయిని, సామాజిక విప్లవకారిణి సావిత్రి బాయి పూలే 186 వ జయంతి వేడుకలను నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు జనార్దన్ తెలిపారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రత్యేక అధికారి

ఆత్మకూరు, జనవరి 03 (మనం న్యూస్) ః రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపె డుతున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జన్మభూమి మా ఊరు కార్యక్రమం శ్రీశైలం నియోజక వర్గం ప్రత్యేక అధికారి వి.వి.గోపాల్ అన్నారు. బుధవారం పట్టణ ంలోని ఎబియం పాలెంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకా లు ప్రవేశ పెట్టిందని వాటిని సక్రమంగా వినియోగిం చుకుని అభి వృద్ధిలోకి రావాలని తెలిపారు. అనంతరం ప్రజల నుండి వినతు లను స్వీకరించారు. కాలనీ వాసులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసు కు వచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఛైర్మన్ నూర్ మహ్మద్, జడ్.శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి మా ఊరు కార్యక్రమం

కొత్తపల్లె, జనవరి 03 (మనం న్యూస్) ః మండల పరిధిలోని ముసల మడుగు గ్రామంలో బుధవారం జన్మభూమి మా ఊరు 5 విడత కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న తాహశీల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిస్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు తమ శాఖ లకు సంబంధి ంచిన అంశం పై వివరిం చారు. అనంతరం ప్రజల నుండి వినతులను స్వీకరించారు. పలు సమ స్యలను గ్రామస్థులు అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుబ్బారావు, ఎమ్పిడిఓ కమలాకర్, ఆర్డబ్ల్యూస్ ఎఇ పక్కిరయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



పాఠశాలలో అటకెక్కిన కంప్యూటర్లు

రూ.50 లక్షల నిధులు వృధా

ప్యాపిలి, జనవరి 03, మనం న్యూస్ : విద్యార్థులలో కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో 2006 లో గత ప్రభుత్వం కంప్యూటర్ అనియత బోదన కింద జిల్లా వ్యాప్తంగా కంప్యూటర్ లను మంజూరు చేసింది. అందులో భాగంగా ప్యాపిలి బాలుర ఉన్నత పాఠశాలకు 50 లక్షలు విలువ చేసే 15 కంప్యటూర్ లను సామాగ్రిని సరఫరా చేసింది. నీట్ సహకారంతో విద్యార్థుల కంప్యూటర్ శిక్షణ కోసం ప్రారంభించిన ఈ కార్యక్రమం రెండేళ్ల పాటు కొనసాగి ప్రస్తుతం అటకెక్కాయి. దీంతో లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్విని యోగం మారి కంప్యూటర్ లు శిథిలావస్థకు చేరాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారులు నిద్రనుండి మేలుకొని మరుగునపడిపోతున్న కంప్యూటర్ల దుమ్ముదులిపి విద్యార్థులలో కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కాపాడాలని పలువురు కోరుతున్నారు.



నిరూపయోగంగా ఉన్న కంప్యూటర్లు

మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలంటే చేతివృత్తులు నేర్చుకోవాలి

రాయలసీయ మహిళా సంఘం ఆధ్యక్షురాలు జి. శకుంతల

కర్నూలు, జనవరి 03, మనం న్యూస్: బుధువారం అశోక్ నగర్ పంప్ హౌస్ ఎదురుగా రాయలసీమ మహిళ సంఘం ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ కార్యక్రమాన్ని సంఘం ఆధ్యక్షురాలు జి. శకుంతల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధికార సాధనలో బాగంగా పేద మహిళలకు వారి అభివృద్ధికి సంబందించి తమ రాయలసీయ మహిళా సంఘం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నగరంలోని మహిళలు అందరూ ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టైలరింగ్ నేర్చుకొవాలను కున్నావారు ఆశోక్ నగరంలోని పంప్‌హౌస్ ఎదురుగా వున్న ఆఫీస్ నందు, లేదా నం.7386909207, 9052494999కు సంప్రదించాలన్నారు.

ముచ్చుమర్రికి 440క్యూసెక్కుల నీటి విడుదల

140టీఎంసీలుగా శ్రీశైలం నీటినిల్వలు

శ్రీశైలం ప్రాజెక్టు, జనవరి 03, మనంన్యూస్ : శ్రీశైలం జలాశయ బ్యాక్ వాటర్ నుంచి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి 440క్యూసెక్కుల నీటిని బుధవారం ఉదయం 8గంటల నుంచి విడుదల చేస్తున్నారు. సాయంత్రం 6గంటల సమయానికి శ్రీశైల జలాశయ నీటినిల్వలు 140.3100 టీఎంసీలుగా డ్యాం నీటిమట్టం 869.70 అడుగులుగా నమోదయ్యాయి. ఇదే సమయానికి శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో, ఎడమగట్టు భూగర్బ జల విద్యుత్ కేంద్రంలో ఎటువంటి విద్యుదుత్పత్తి చేయడంలేదు. జలాశయ బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2,000 క్యూసెక్కులు, తెలంగాణ ప్రాంతంలోని మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1,600 క్యూసెక్కుల నీటిని, హంద్రీ-నీవా సుజల స్రవంతికి 2,363 క్యూసెక్కుల నీరు మొత్తం జలాశయం నుంచి ఔట్‌ఫ్లోగా 6,403 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గడచిన 24 గంటల వ్యవధిలో ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి పంప్‌మోడ్ పద్ధతిలో 2.212 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ఈ ఉత్పాదనకుగాను 3,358 క్యూసెక్కుల నీటిని వినియోగించుకుని అనంతరం జలాశయంలోకి చేరవేశారు. గడచిన 24 గంటల వ్యవధిలో ఎడమగట్టు నుంచి స్వల్పంగా 0.383 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి గ్రిడ్‌కు అందించారు. ఈ ఉత్పాదనకుగాను జలాశయం నుంచి 719క్యూసెక్కుల నీటిని వినియోగించుకుని అనంతరం ఆ నీటిని దిగువకు విడుదల చేశారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



హొళగుంద, జనవరి 3,(మనంన్యూస్) : స్థానిక కస్తూరి బా గాంధీ గురుకుల పాఠశాలలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వరస్ సంస్థ నాయకులు విధ్యాలయ ఉపాధ్యా యులు సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలొ నాయకులు తిరుమలయ్య, దుర్గప్రసాద్.తదితరులు పాల్గొన్నారు.

యూటీఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి



ప్యాపిలి, జనవరి 03, మనం న్యూస్: యూటీఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకుని చంద్రలీలమ్మ జిల్లా పరిషద్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ,మిమున్నిసాబేగం ప్రధానోపాధ్యాయులు బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు, జ్ఞానప్రసూన ప్రధానోపాధ్యులు హుస్సేనాపురం,లీలావతి ప్రధానోపాధ్యాయులు పొదొడ్డి,లక్ష్మీదేవి యూటీఫ్ సీనియర్ నాయకులు పి.ఆర్ పల్లి లను యూటీఫ్ ప్యాపిలి మండలశాఖ ఘనంగా సన్మానించారు.

నక్కల దిన్నె గ్రామ బాధితులకు సీపీఐ నాయకులు పరామర్శ

రుద్రవరం, జనవరి 03, మనం న్యూస్: రుద్రవరం మండల పరిధిలోని నక్కల దీన్నే గ్రామంలో దళితుల గ్రామ బహిష్కరణ బాధితులను దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి గురుదాస్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాబా ఫక్రుద్దీన్, గోస్పాడు మండల కార్యదర్శి చెన్నయ్య, దళిత సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొమ్ము పాలెం శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు సందర్శించి దళితులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితులను గ్రామ బహిష్కరణ చేయడం చాలా బాధాకరమైన విషయంగా చట్ట విరుద్ధమైన చర్యగా పేర్కొన్నారు. మానవ హక్కులను కాలరాయడం రాజ్యాంగ విరుద్ధమైన చర్యగా అభివర్ణించారు. నిత్య అవసర మైన నీరు, కరెంటు సరఫరా నిలిపివేయడం బాధాకరం అని ఇలాంటి



చర్యలు పునరావృతం కాకుండా అధికారులు గట్టిగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, ఒక్కొక్క కుటుంబానికి ఎస్సీ ఎస్టీ యాక్టు ప్రకారం కుటుంబాలకు ఆర్థిక సహాయ తక్షణ సహాయంగా వారికి అందించి పునరావాసం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ



హక్కుల పోరాట రాష్ట్ర కార్యదర్శి కైలాష్ నాయక్, రుద్రవరం సిపిఐ కార్యదర్శి భాస్కర్, బాల నరసింహుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, దళిత సమాజ జిల్లా కార్యదర్శి నరసింహుడు, మండల కార్యదర్శి హుస్సేన్ గుర్రప్ప,, మాల మహానాడు అధ్యక్షులు చంటి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి విరాళాలు


విరాళాలు అంజేస్తున్న భక్తులు

గూడూరు, జనవరి 03, మనం న్యూస్ః పట్టణంలోని స్వయంభూ శ్రీ అంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన స్వామి భక్తులు విరాళాలను అందజేసారు. బుధవారం హనుమాన్ సేన యూత్ ఆధ్వరంలో ధాతల నుండి రూ. 41 వేలను విరాళంగా సేకరించారు. ఈ సందర్బంగా హనుమన్ యూత్ అధ్యక్షులు మల్లి మాట్లాడుతూ ధాతల సహాయంతో అంజనేయ స్వామి ఆలయానికి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పట్టణానికి చెందిన గుజరాతి మసాల పద్మావతి రూ.25000, కాడేగారి సూనిత రూ.5000, కాంతమ్మ 6000,లు మరియు మరికొందరు విరాళాలు అందేసినట్లు యూత్ అధ్యక్షులు మల్లికార్జున తెలిపారు. విరాళాల సేకరణ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు మహేష్, కార్యదరుశలు సన్నప్ప, అశోక్, విశ్వనాథ్ ఆచారి తధితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

మేక్ దెమ్ స్మైల్ అసోసియేషన్ ఆర్గనైజర్ వీరాంజనేయులు

కర్నూలు, జనవరి03, మనం న్యూస్: దివ్యాంగులకు అనందం తెచ్చేందుకు, వారిలోని నిరాశ నిపృహలను పారదోలెందుకు ఈ నెల 5,6,7 తేదిలలో దివ్యాంగులకు రాష్ట్ర స్థాయి క్రీకెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మేక్ దెమ్ స్మైల్ అసోసియేషన్ ఆర్గనైజర్ వీరాంజనేయులు తెలిపారు. బిర్లా కాంపౌండ్‌లోని ఆఫీస్ కార్యలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు నగర శివారులోని ఇండస్ స్కూల్‌నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటిలలో ఐదు దివ్యాంగ జట్లు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. గెలుపోందిన వారికి ఏక్యాంప్‌లోని మాంటేస్సోరి స్కూల్ నందు బహుమతుల ప్రధానం చేయడం జరిరుగుతుందన్నారు. దివ్యాంగుల ప్రోత్సాహన్ని ఇచ్చేందుకు దాతలు ముందుకు రావాలని వారు కోరారు. దాతల నెంబర్ 9505615300 సంప్రదించాలన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోరుతూ హైవే దిగ్బంధం


ఎస్సీ వర్గీకరణ కోరుతూ రహదారిని దిగ్బంధం చేసిన దృశ్యం

ప్యాపిలి, జనవరి 03, మనం న్యూస్ : ఎస్సీ వర్గీకరణ కోరుతూ మండల కేంద్రమైన ప్యాపిలిలో బుధవారం ఎస్సీలు జాతీయ రహదారిని దిగ్బంధించి ఆందోళనను వ్యక్తం చేశారు. అరెస్టులతో ఉధ్యమాలను ఆపలేరని, గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న ఎంఆర్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ అరెస్టుతో ఎస్సీలలో ఆందోళనలు ఉధృతమెందని వర్గీకరణ జరిగే వరకు రెండు రాష్ట్రాలలో రాష్ట్రప్రభుత్వాలను తమ ఆందోళనలతో నిలదీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు సుందరం, డోన్ నియోజవర్గ ఇన్చార్జి ఆవుల నాగరాజు, డేవిడ్, లక్ష్మయ్య, జానకిరాముడు, శ్రీరాములు, శ్రీను, రఘురాముడు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో అధికారుల నిర్బంధం

- నిర్బంధించిన సీపీఎం నాయకులు, గ్రామ ప్రజలు
- సాంస్కృతిక కార్యక్రమాలకే పరిమితమైన జన్మభూమి
- ప్రజా సమస్యలు పక్కదారి





అధికారులను ముట్టడించిన గ్రామ ప్రజలు, సీపీఎం నాయకులు, ప్రజలతో మాట్లాడుతున్న అధికారులు

పాములపాడు, జనవరి 03, మనం న్యూస్ : పాములపాడు మండలంలోని లింగాల గ్రామంలో జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో నోడల్ అధికారి మస్తాన్ వలి, మండల అధికారులను నిర్బంధించారు. ఈ కార్యక్రమం రసాబాసగా మారింది. బుధవారం జన్మభూమి కార్యక్రమంలో లింగాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగే జన్మభూమి కార్యక్రమానికి వెళ్లిన అధికారులను సీపీఎం నాయకులు రామేశ్వరావు, గ్రామప్రజలు గతంలో జన్మభూమి కార్యక్రమంలోని సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని అధికారులను నిర్బంధించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం పై గ్రామస్థులు ఆవేశంతో ఆవేధన చెందుతూ అధికారులను నిలదీశారు. గతంలో ఇచ్చిన సమస్యలను నేటికి పరిష్కారం నోచుకోలేదని అనర్హులకే పింఛన్ లు, సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం జన్మభూమి కార్యక్రమం హంగులకు, ఆర్భాటాలకే పరిమితం అయిందని సీపీఎం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా జన్మభూమి కార్యక్రమాన్ని అర్ధాంతరంగా ముగించుకొని వెళ్తున్న నోడల్ ఆఫీసర్ మస్తాన్ వలిని, మండల అధికారులను చుట్టు ముట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రక్షణ శాఖ వారు కల్పించుకొని సమస్యను పరిష్కరించే దిశగా మాట్లాడగా నోడల్ అధికారి మాట్లాడుతూ తమ కోటాలో అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్‌లు, గృహాలు మంజూరు చేస్తానని అందరు ముందు వాగ్దానం చేయడంతో ప్రజలు శాంతించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మరియు డివిజన్ కార్యవర్గ సభ్యుడు రామేశ్వరావు, నాయకులు వెంకటేశ్వరరావు, ఎస్ఆర్.రమణ, టైలర్ వెంకటేశ్వర్లు, బాలయేసు, సామన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలి

పాములపాడు, జనవరి 03, మనం న్యూస్ : ఈ నెల 10 వ తేది జరుగబోవు జన్మభూమి కార్యక్రమంలో మిట్టకందాల గ్రామంలో ఎస్సీలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాలని ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాములు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్సీ కులాలకు చెందిన వారికి ప్రభుత్వం ఇళ్ల పట్టాలను మంజూరు చేసిందని, సర్వే నెంబరు 568, 569,9.56 భూమి స్థలాలు చూపించకుండా వదిలేసినందుకు ఆ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేశారు. ఈ విషయంలో స్థానిక తహశీల్దారు దృష్టికి తీసుకెళ్లిన గత 5 నెలలుగా ఈ సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. ప్రభు త్వం జన్మభూమిలో రేషన్ కార్డులు, పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని హామి ఇచ్చిందని కావునా ఈ నెల 10 వ తేది మిట్టకందాల గ్రామంలో జరుగు జన్మభూమి కార్యక్రమంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాలని జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని లేదంటే ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆనందం, వెంకటరాముడు, తిరుపాలు, రమేష్, శివరాముడు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఆర్పీఎస్ జిల్లా కార్యదర్శి

మరుగుదొడ్ల నిర్మాణంలో అవినీతి అక్రమాలు

పనులు చేపట్టకుండా బిల్లులు స్వాహా



బనగానపల్లె ,డిసెంబర్ 03, మనం న్యూస్ : జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో బహిరంగ మల విసర్జన ఉండకూడదనే మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం కోట్లాది రూపాయలను ఈ పథకం కోసం కేటాయిస్తుంది. ఇందులో భాగంగా డివిజన్లోని పలు గ్రామా లలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పను లను ఎన్ఆర్ఈజియస్ ఏపీఓ పర్యవేక్షణలో టీఏలు, క్షేత్ర సహాయకుల కనుసన్నలలో సాగుతున్నాయి. అయి తే ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా ఇష్టా రీతిగా నిర్మాణాలు చేపట్టిన వైనం స్పష్టంగా కనిపిస్తుంది. బనగానపల్లె మండలంలోని పలు గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణాలను గమనిస్తే, అధికారుల నిర్లక్ష్యం ఎంతమేర ఉందో ఇట్టే అర్థమవుతుంది. పైగా మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టకుండానే బిల్లులో స్వాహా చేసినట్లు తెలుస్తోంది. ఓ ఎంపీడీవో సాక్షిగా ఈ పనులు చక్కబెట్టినట్లు బహిరంగ రహస్యం. ప్రభుత్వం ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 15 వేల వరకు నిధులు ఇస్తుంది. ఎన్ఆర్ఈజియస్ సిబ్బంది దగ్గరుండి ఈ నిర్మాణాలను చేపడుతున్నారు. పలు గ్రా మాలలో 3 గోడలు, ఒక డోర్, పైన ఒక రేకు కట్టి, డబ్బులు స్వాహా చేశారు. మరి కొన్ని గ్రామాల్లో డోర్లు కూడా పెట్టని వైనం కనిపిస్తుంది. ఇంకొన్ని మరుగుదొడ్లను గమనిస్తే పై కప్పుగా ఇనుప పైపులు వేయాల్సి ఉండగా, కర్రలు ఉపయోగించి మమ అనిపించారు. గోడలకు ప్లా స్టింగు పూసి మాయ చేశారు. ఇంకొన్ని మరుగుదొడ్లలో, లెట్రిన్ గుంత లోతులో ఉండ టంతో నీరంతా దాంట్లోకే పోతుంది. కొన్ని గ్రామాలలో గుంతకు కప్పు వేయాల్సి ఉండగా రింగులు వేసి అర కోరగా చేసి మూసేస్తున్నారు. మండలంలోని గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను గమనిస్తే, అస్తవ్యస్తంగా నిర్మాణం పనులు జరిగినట్లు కనిపిస్తాయి ఈ మాసాంతానికి అన్ని గ్రామాలను ఓడిఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని నేతలు ప్రకటనలు ఇస్తున్నారు. అధికారులు ఆ దిశగా అడుగులు వేస్తున్నామని ప్రకటిస్తున్నారు. అయినా సరే ఇప్పటి వరకు చాలా మండలాల్లో 50 శాతం కూడా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాలేదు. చాలా మరుగు దొడ్లు సగం నిర్మాణం మాత్రమే పూర్తి చేసు కున్నాయి. బిల్లుల విషయంలో ప్రజలు పడే తొందరపాటు, నిర్మా ణాల విషయంలో ఏ మాత్రం చూపించకపోవడం గమ నించాల్సిన విషయం. మండల స్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రత్యేక నిఘా ఉంచాల్సిన ఎంపీడీఓలు, ఎన్ఆర్ఈజియస్ ఏపీఓలతో కుమ్మక్కయి ఈ పథకం ఉద్దేశ్యాన్ని నీరు గారుస్తుండటం విచారకరం. అధికారుల లెక్కల ప్రకారం ఇంకా పన్నెండు వందల మరుగుదొడ్లు పనులు మొదలెట్టే లేదని కాకి లెక్కలు చెబుతున్నారు. ఇంకా 18 వందలకుపైగా వివిధ దశల్లో ఉన్నాయని చెప్పడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కరవడంతో కిందిస్థాయి సిబ్బంది కాకి లెక్కలు చెప్పటం పరిపాటిగా మారింది. పలు మండలాలలో ఈ నిర్మాణాల పనితీరు అత్యం త అధ్వానంగా ఉన్నట్లు అధికారులే సమ్మతిస్తున్నారు. నాసి రకాల నిర్మాణాలతో తంతు పూర్తి చేస్తుండటంతో ఈ నిర్మాణాలు ఎన్నాళ్ళు మన్ని కను చూపిస్తాయో ఏలినవారికే ఎరుక. ఇక నుంచి నిర్మాణం కావాల్సి ఉన్న మరుగుదొడ్ల నైనా నిబంధనలకు అనుగుణంగా నిర్మించాలని జనం కోరుతున్నారు. ఇప్పటివరకు జరిగిన అవినీతి అక్రమాలను జిల్లా అధికారులు పరిశీలించి వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఘనంగా సావిత్రి భాయి పూలే 128 వ జయంతి



నివాళ్లు అర్పిస్తున్న దృశ్యం

నంద్యాల (క్రైం), జనవరి03, మనంన్యూస్ : నంద్యాల పట్టణంలోని పీఎంఆర్ డిగ్రీ కళాశాల లో సావిత్రి భాయ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘము రాష్ట్ర అధ్యక్షుడు వంకిరి రామచంద్రుడు మాట్లాడుతూ మహిళలు, బాలికలు చదవకూడదనే సాంఘిక దురాచారం ఫరడవిల్లుతున్న కాలంలో ధైర్యంగా ఎదిరించి భర్త జ్యోతిరావు పూలే సహకారంతో ఉపాధ్యాయ శిక్షణను పూర్తి చేసి ఆధునిక కాలపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిరాలిగా చరిత్రను సృష్టించిన సావిత్రి భాయి పూలేకు జోహార్లు.నేటి ఉపాధ్యాయ లోకం ఆమె స్పూర్తితో విద్య అనే ఆయుధంతో ప్రపంచం, దేశంలోని అన్ని రుగ్మతలను రూపుమాపుతుందనే లక్ష్య సాధన కోసం శ్రమిద్దాం అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి షేక్. రియాజ్ ,మోహన్,విద్యార్థిని లు పాల్గొన్నారు.

సావిత్రి భాయి పూలే అడుగుజాడల్లో నడుద్దాం



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పెద్దకడబూరు, జనవరి 03, మనంన్యూస్): సంఘసంస్కర్త, రచయిత,మొదటి మహిల ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడువాలని స్థానిక శ్రీబాల వికాస్ యుపీ పాఠశాల హెడ్‌మాస్టర్ ఇందిర,కరస్పాండెంట్ విశ్వనాథ్ రెడ్డిలు పేర్కోన్నారు.బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని పాఠశాల అవరణలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 1831 జనవరి 3న జన్మించిన సావిత్రిబాయి పూలే సమాజంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి,ముఖ్యంగా మహిళలను విద్యవంతులను చేసేందుకు ఎనలేని విధంగా కృషి చేసిందని కొనియాడారు.ప్రతి ఉపాధ్యాయుడికి ఈమె ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్రాంతి చంద్రన్న కానుక పంపిణీ



ప్యాపిలి, జనవరి 03, మనం న్యూస్ : ప్యాపిలి మండలంలో 5 వ విడుత జన్మభూమి, మన ఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి, మెట్టుపల్లి, ఎన్. రంగాపురం గ్రామంలో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాలలోని సభల్లో సంక్రాంతా చంద్రన్న కానుకలను తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరమ్మ, తహశీల్దారు గోవింద్ సింగ్, ఎంపీడీవో అమృతరాజు, అందజేశారు. ప్రజాసంక్షేమ పథకాల సమస్యలపై ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి చెన్నకేశవులు, వ్యవసాయాధికారి అలిపీర, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, టీడీపీ నాయకులు గొల్లరామ్మోహన్, రామకృష్ణ, సుదర్శన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కెఈ, మీనాక్షినాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న మీనాక్షినాయుడు



కెఈ, మీనాక్షినాయుడులను గజమాలతో సత్కరిస్తున్న కౌన్సిలర్ తిమ్మప్ప

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు జన్మభూమి

- హాజరైన ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్
- మాజి ఎమ్మెల్యే మీనాక్షినాయుడు
- ప్రజా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న చంద్రబాబు

ఆదోనిరూరల్ జనవరి3 (మనం న్యూస్): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పరిష్కార మార్గం చూపేందుకు జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, మాజి ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. బుధవారం ఆదోని పట్టణంలోని 2వ వార్డు భవాజి పేటలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో వారు హాజరై మాట్లాడారు. అన్ని రకాలుగా ప్రజలు అభివృద్ధిచెందాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. అర్హులైన ప్రతిఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య ఉద్దేశమని అన్నారు. గత 4 ఏళ్లలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతూ తోడ్పడుతున్నాయన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ పథకాలే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ముందుగా ప్రతిజ్ఞ చేసి సీఎం సందేశాన్ని ప్రజలకు వినిపించారు. అనంతరం కొత్త రేషన్‌కార్డులు, పింఛన్‌లు, సంక్రాంతి కానుకలు లబ్దిదారులకు పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామలింగేశ్వర్, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు, దేవేంద్రప్ప, రామస్వామి, ఫకృద్దిన్, మురళి, కౌన్సిలర్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

బహిరంగా మలవిసర్జనను రూపుమాపుదాం

పెద్దకడబూరు, జనవరి03(మనంన్యూస్)ః గ్రామాల్లో బహిరంగా మల విసర్జనను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని స్పెషల్ డిప్యూటి కలెక్టర్, సెట్కూరు సీఈఓ సుధాకర్‌రెడ్డి పిలుపు నిచ్చారు.బుధవారం మండలపరిధిలోని మేకడోణ,కల్లుకుంట గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలను,దరాఖస్తులకు రశీదులను ఇవ్వకపోవడం, దరాఖస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయకపోవడంపై మండల అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో పేదల కొరకు 40 సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.ఉగాధి నుండి చంద్రన్నకానుక పథకం ప్రారంభమవుతుందన్నారు. ప్రజల ప్రతి విషయంపై అవగాహన ఉండాలని అప్పుడే ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు.జిల్లాకు 28 వేల కొత్త పింఛన్లు మంజూరైనాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలప్రత్యేక అధికారి రమేష్‌రెడ్డి,ఎంపీడీఓ వరప్రసాద్‌రావు,తహశీల్దార్ రమాదేవి,ఏఓ హేమలత,ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిదుర్గ,టీడీపీ జిల్లా కార్యదర్శి రమాకాంతరెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్నఆయా గ్రామాల సర్పంచులు షేర్‌ఖాన్‌పటేల్, బాలమునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామసమస్యలపై సీపీఎం నిలదీతః కల్లుకుంట గ్రామంలో ఏళ్ల తరబడి ప్రజాసమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదనిమండల సీపీఎం కార్యదర్శి తిక్కన్న జన్మభూమి కార్యక్రమంలో అధికారులను నిలదీశారు.గ్రామంలో ఓవర్‌హెడ్‌ట్యాంకును నిర్మించాలని, చాలా కాలనీలకు సీసీ రోడ్డు,మురుగుకాల్వలు లేక రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారని,గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలో అక్రమాలకు అంతులేకుండా పోయిందని,నాసిరకంగా నిర్మిస్తున్న అధికారులు నిమ్మకునీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నార న్నారు.ఒక్క పింఛన్,రేషన్‌కార్డులను ఇవ్వలేని జన్మభూమి కార్యక్రమం ఎందకని ప్రశ్నించారు.అనంతరం వివిధ సమస్యపై వినతిపత్రం అందజేశారు.



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

తాగునీటి పథకాలా.. చాకిరెవా ...!

అటకెక్కిన 11 కోట్ల నీటి పథకం



బట్టలు అరెయాడానికి ఉపయోగ పడుతున్న దృశ్యం

ప్యాపిలి, జనవరి03, మనం న్యూస్: మండల కేంద్ర ప్యాపిల్లో 11 కోట్ల నంద్యాల తాగునీటి పథకం తాగునీరు అందించక నిరుపమోగంగా మారింది. ప్యాపిలి తో సహ 13 గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత తాగునీరు అందించలనే లక్ష్యంతో 2006లో ఈ పథకం ప్రారంభమైయింది. నత్తన నడకనా ఎన్నో వ్యయా ప్రయాసాల కొర్చి, ఈ పథకాన్ని 2010లో హడా విడిగా ప్రారంభించారు. ప్యాపిలోని ఒక్క వార్డుకు కూడా తాగునీరు అందించలేక ఈ పథకం చతికల పడింది. 13 గ్రామాలకు ఈ పథకం తాగునీరు అందించడంలో విఫలం కావడం, మరోవైపు భాద్యతులు పంచాయితీ రాజ్ శాఖనుండి ఆర్‌డబ్ల్యుఎస్ శాఖకు మారడం తో పథకం పనితీరు ప్రశ్నర్థాకంగా మారింది. ఈ పథకంపై పుణరాలోచన లోపడ్డ ప్రభుత్వం ఈ పథకాన్ని మూడు గ్రామాలకు కుదించింది. ఈ పథకం మరమత్తుల కొసం రూ. 3 కోట్ల గ్రాంటు మంజూరైనా, టెండర్ల ను పిలవడంలో నిర్లక్ష్యదొరని కనపరుస్తున్నారు. దింతో ఈ పథకం ట్యాం కులు దిష్టి బోమ్మలుగా మారి, ప్రజలు బట్టలు అరెసుకొవాడానికి ఉపయోగపడుతూ శిదిలావ్యవస్థకు చేరుతున్నాయి,

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం





సంజామల, జనవరి 03, మనం న్యూస్ ః ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని బనగానపల్లె శాసనసభ్యులు బి.సి.జనార్ధన రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మండలంలోని కమలపురి గ్రామంలో జన్మభూమి,మీ ఉరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య ఆతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అధికారులుకు సూచించారు.80 లక్షలతో సి.సి.రోడ్డుకు భూమి పూజ చేశారు. ఆంసంతరం ఆయన మాట్లాడుతూ గతంలో 105 ఫెంక్ష న్లు ఉండగా కొత్తగా 13 వచ్చా యన్నారు. కొత్తగా 17 రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. అంగవాడి కేంద్రంలో మహిళకు సీమంతం చేశారు. తల్లి బిడ్డ ఎక్ప్రెస్ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించడం పట్ల మండల వైద్యాధికారి గోపాల్ ను అభినందించారు. మండలంలో చంద్రన్న భీమా సక్రమంగా నిర్వహించలేదని వెలుగు అధికారులపై మండి పడ్డారు. గ్రామాలను అభివృద్ధి పదంలో తీసుకెళ్ల దమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. ఫెంక్షన్లు,రేషన్ కార్డులు, పక్కా గృహాలు,లేని వారు ధరఖాస్తూ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసిరెడ్డి, ఎంపీడీఓ మురళికల్యాని, తహశీల్దార్ వెంకటేస్వర్లు, ఎం.మద్దిలేటిరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, వివిధ శాఖ అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు